ప్రజాశక్తి

బుధవారం 5 జులై 2023 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



సింగ్‌నగర్ ఫ్లైవోవర్‌పై మహా పాదయాత్ర



కొమ్ము తలపాగాలు, డోలు వాయిద్యాలతో ముందుకు సాగుతున్న పాదయాత్ర



బిఆర్‌టిఎస్ రోడ్డు ఫుడ్ జంక్షన్లో నృత్యం చేస్తున్న బివి.రాఘవులు, వి.శ్రీనివాసరావు

పోరు కేక...

- దద్దరిల్లిన రాజధాని ప్రాంతం
- నిర్వాసితుల నినాదాలతో హోరెత్తిన నగరం
- మహా పాదయాత్రకు ఘన స్వాగతం
- ఇది ఆరంభమేనని నేతల హెచ్చరిక

'పోలవరం నిర్వాసితుల పోరుకేక' రాష్ట్ర రాజధాని ప్రాంతం విజయవాడలో హోరెత్తింది. నగరంలో ఎర్ర సైన్యం కథం తొక్కింది. ఎర్ర చొక్కాలు, ఎర్ర చీరలు, ఎర్ర జెండాలు, మెడలో ఎరుపు, ఆకుపచ్చ కండువాలతో మంగళవారం వందలాది మందితో సాగిన ప్రదర్శన ఆకట్టుకుంది. కొమ్ము తలపాగాలు, చేతిలో డోలు వాయిద్యాలతో గిరిజన సంస్కృతి ఉట్టిపడేలా చేసిన నృత్యాలతో ముందుకు సాగింది. ఈ యాత్ర డాబాకొట్లు సెంటరు నుండి సభా స్థలికి చేరుకునేందుకు మూడున్నర గంటల సమయం పట్టింది. ఫుడ్ జంక్షన్ సెంటర్లో రేలా రేలా అంటూ ఆదివాసీ గిరిజన మహిళలతో కలిసి సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు కొమ్ము తలపాగాలు ధరించి చేసిన నృత్యాన్ని ప్రజలు ఆసక్తిగా తిలకించారు. నగరంలో మొత్తం 4.5 కిలో మీటర్లు సాగిన ఈ యాత్ర ఆద్యంతం ఎంతో ఉత్సాహంగా సాగింది. అనంతరం జరిగిన సభకు వేలాదిగా తరలివచ్చిన జనంతో ధర్నా చౌక్ రోడ్డు కిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ 'పోలవరం పోరుకేక' ఆరంభం మాత్రమేనని, నిర్వాసితులకు న్యాయం జరిగే వరకూ పోరాటం సాగిస్తున్నామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. 15 రోజుల్లో స్పందించకపోతే మరో పోరాటానికి కార్యాచరణ రూపొందిస్తామన్నారు. నేతలు, కార్యకర్తలు, నిర్వాసితులు చివరి వరకూ ఉండి సభను విజయవంత చేశారు. దీనికితోడు వాతావరణం కూడా సహకరించింది. తొలుత కాస్త తుంపర్లు పడినా తర్వాత తెరిపిచ్చింది. జూన్ 20వ తేదీన నెల్లిపాకలో ప్రారంభమైన మహా పాదయాత్ర మంగళవారం విజయవాడలో ముగిసింది.

(పూర్తి వివరాలు మెయిన్, టాబ్లాయిడ్ లోపలి పేజీల్లో)

యూరియా అమ్మకాల్లో నిబంధనలు తప్పనిసరి

కలెక్టర్ డిల్లీరావు హెచ్చరిక

ప్రజాశక్తి - విజయవాడ : యూరియా విక్రయదారులు నిబంధనల మేరకే రైతులకు అమ్మకాలు నిర్వహించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు హెచ్చరించారు. వ్యవసాయ శాఖ అధికారులతో మంగళవారం యూరియా అమ్మకాలపై కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలోని వీడియోకాన్ఫరెన్స్ హాల్ నుండి ఆయన జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై యూరియా సరఫరా చేస్తోందన్నారు. రైతు పండిస్తున్న పంట, విస్తీరణం ఆధారంగా 50 బస్తాల యూరియా మాత్రమే ఆధార్‌తో ఈ-పోస్ కొనుగోలు చేసుకోవచ్చునన్నారు. యూరియా విక్రదారులు నిబంధనలకు మించి అమ్మకాలు నిర్వహించరాదని దీనిని ఉల్లంఘీస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ఆయా డీలర్లపై నిఘా ఉంచాలన్నారు. ఎక్కువ అమ్మకాలు నిర్వహించే యూరియా విక్రయదారుల నుండి రైతుల వివరాలను సేకరించి క్షేత్రస్థాయిలో కొనుగోలుపై విచారణ చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం 2,220 రూపాలయల సబ్బిడీ భరిస్తూ కేవలం 266 రూపాలయకే రైతుకు యూరియా అందిస్తుందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు నిర్వహించే విక్రయదారులపై జరిమాన, లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని కలెక్టర్ డిల్లీరావు హెచ్చరించారు. జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా అక్టోబర్, నవంబర్, డిసెంబర్ మాసాలలో అధిక అమ్మకాలు నిర్వహించిన 20 మంది డీలర్ల విక్రయాలను కలెక్టర్ డిల్లీరావు సమీక్షించి చట్ట పరమైన చర్యలు తీసుకున్నారు. కాన్ఫరెన్స్‌లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్ నాగమణమ్మ, టెక్నికల్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఊర్మిళ, ఏడిఏ పిపి అనితాబాను, మండల వ్యవసాయ శాఖ అధికారులు ఉన్నారు.



న్యాయవాదుల నిరసన

ప్రజాశక్తి - విజయవాడ : ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఎఎల్) పిలుపుమేరకు మంగళవారం నగరంలో న్యాయవాదులు కొద్దిసేపు తమ విధులను బహిష్కరించి సివిల్ కోర్టుల సముదాయం ఎదుట నిరసన ధర్నా చేపట్టారు. ప్ల కార్డులతో నినాదాలు చేశారు. దేశవ్యాప్తంగా అపరిష్కతంగా ఉన్న న్యాయవాదుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని, ఉన్న చట్టాలు సక్రమంగా అమలు చేయడం లేదని, సరైన రక్షణ కరువైందని ఈ సందర్భంగా మాట్లాడిన నేతలు పేర్కొన్నారు. న్యాయవాదుల సంక్షేమ నిధి కింది ఇవ్వాల్సిన రూ.75 కోట్ల బకాయిలు విడుదల చేయాలని, సంక్షేమ నిధిని రూ.10 లక్షలకు పెంచాలని , మరణించిన వారి కుటుం బాలకు చెల్లించాల్సిన పెండింగ్ మ్యాచింగ్ గ్రాంట్ రూ.30 కోట్ల బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. న్యాయవా దులకు తక్కువ ధరకే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఆరోగ్య శ్రీ , హెల్త్ కార్డు వంటివి అమలు చేయాలని, యువ న్యాయ వాదులను గుర్తించి లా నేస్తం నిధులు ప్రతి నెలా అందించాలని కోరారు. నగరంలో ఆధునిక భవనాలు పూర్తయినా అందులో మౌలిక సదుపాయాలు లేవన్నారు. తెలంగాణ రాష్ట్రంలో హక్కుల నేత, సీనియర్ న్యాయవాది జయ గోపాల్‌పై ఉన్మాదుల దాడిని ఖండించారు. ఈకార్యక్రమంలో ఐఎఎల్ జాతీయ ప్రధాన కార్యదర్శి చలసాని అజయ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కెబి.సుందర్, ఐఎఎల్ రాష్ట్ర నాయకులు కెవివి పరమేశ్వరరావు, కె.సుధాకర్ రాజు, ఎం.ఎ.షరీఫ్, బోను జయమ్మ, ప్రతినిధులు ఇఎస్ ప్రసాద్, బి.రత్నాకర్ రెడ్డి, జీవి రాజు, ఎన్ సాయి శంకర్, కందుల శ్రీనివాస్, గోరిపర్తి శ్రీనివాస, ఆర్ గంగాభవాని, ఎఎస్ఎస్ రాంప్రసాద్, పిచ్చుక శ్రీనివాస్, కెఎస్ బోస్ పాల్గొన్నారు.



హెచ్‌ఐవి బాధిత పిల్లలకు పౌష్టికాహారం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లక్ష్మీ దీపక్ జన్మదినాన్ని పురస్కరించుకొని హెచ్‌ఐవి బాధిత పిల్లలకు పౌష్టికాహారాన్ని అందజేసినట్లు ఆ సంస్థ వ్యవస్థాపకులు, సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం ట్రస్ట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కర్లపాటి మాట్లాడుతూ ట్రస్టు సేవలు భవిష్యత్తులో కూడా కొనసాగించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఐదు వేల రూపాయల విలువైన ఆహార సామాగ్రిని ఐదుగురు బాలలకు అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మౌనిక్ ప్రసాద్, శ్రేయస్సు సిబ్బంది అనురాధ పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు మరో అవకాశం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం

పదో తరగతి ఉత్తీర్ణులు కానీ విద్యార్థులు జగనన్న పునర్ విద్య కార్యక్రమంలో భాగంగా తిరిగి పాఠశాలలో చేరే అవకాశం కల్పిస్తున్నట్లు ఇబ్రహీంపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యాశాఖాధికారిణి రేణుక తెలిపారు. ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొని పాఠశాలకు సక్రమంగా హాజరై రాబోయే విద్యా సంవత్సరంలో ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షించారు. అనంతరం జగనన్న విద్యా కానుకను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

నర్సరీలు నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-వీరులపాడు

నర్సరీల యాజమాన్యాలు నాణ్యతా ప్రమాణాలతో మిర్చి మొక్కలను పెంచాలని ఉద్యాన శాఖ అధికారి నీలిమా అన్నారు.



నర్సరీలను పరిశీలిస్తున్న నీలిమ

మండలంలోని అల్లూరు, జుజ్జూరు, ఎల్లంకి, చౌటపల్లి గ్రామాల్లో ఉన్న మిర్చి నర్సరీలను ఆమె పరిశీలించారు. రైతులకు ఎటువంటి నష్టం లేకుండా ప్రభుత్వం అనుమతితో మిర్చి నారుని పెంచాలని కోరారు. కలుపు మొక్కలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నర్సరీ యాజమాన్యాలు ప్రభుత్వం నుండి పొందిన లైసెన్సు బిల్లులు నర్సరీ కేంద్రాల్లో ఏర్పాటు చేయాలని, రైతులందరికీ బిల్లులు ఇవ్వాలని సూచించారు.

ఎంఎల్ఎ, ఎంఎల్‌సిలను కలిసిన ఎజిపి

ప్రజాశక్తి- నందిగామ:

నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్ మోహన్‌రావు, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్‌లను 16వ అదనపు జిల్లా కోర్టు ఏజీపీ దర్శి అర్జున్ మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా ఎజిపికి వారు శుభాంకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బండి మల్లికార్జున రావు, పీపీ ఈశ్వర ప్రగడ రంగారావు, న్యాయవాదులు షేక్ సైదా, అద్దంకి మణిబాబు, మాడుగుల స్టాలిన్, షేక్ దాదా హుస్సేన్, షేక్ ఆజాద్, ఆనంద్, విజయబాబు, వేల్పుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర విద్యాలయంలో ప్రవేశాలకు దరఖాస్తులు

విజయవాడ : విజయవాడ, సత్యనారాయణపురంలోని, కేంద్ర విద్యాలయం నంబరు-1 బాల వాటిక-3 (యూకెజి) ప్రవేశానికి అర్హత కలిగిన బాల బాలికల నుండి ఆన్ లైన్ పద్ధతిలో దరఖాస్తులు కోరుతున్నామని ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 31 వ తేదీ 2023 వరకు 5 ఏళ్ళు దాటి 6 ఏళ్ళు లోపు పిల్లలు అర్హులని పేర్కొన్నారు. విద్యాలయ వెబ్సైట్ kvivijayawada.kvs.ac.iలో ఈ నెల 6 వ తేదీ ఉదయం 9 గంటల నుండి 18 వ తేదీ సాయంత్రం 7 గంటల వరకు పేర్లు నమోదు చేసుకోవచ్చునని పేర్కొన్నారు. 20న ఆన్లైన్ లాటరీ పద్ధతిలో అర్హత పొందిన పేర్లను ప్రకటిస్తామని పేర్కొన్నారు. 21 నుంచి 28 వ తేదీ వరకు పాఠశాలలో ప్రవేశాలు జరుగుతాయని పేర్కొన్నారు.

మాదక ద్రవ్యాలను అరికట్టేందుకు చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ:



మాదక ద్రవ్యాల రవాణా వినియోగం పై ప్రత్యేక నిఘా పెట్టి నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్ జవహార్‌రెడ్డికి వివరించారు. నషా ముక్తి భారత్ అభియాన్‌లో భాగంగా మాదక ద్రవ్యాల నివారణకు చేపట్టిన చర్యల పై మంగళవారం రాష్ట్ర స్థాయి నార్కో కోఆర్డినేషన్ (ఎన్‌సిఓఆర్‌డి) కమిటీ సమావేశాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్ జవహార్‌రెడ్డి ఆయన కార్యాలయం నుండి అన్ని జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమీషనర్లు, ఎస్పీలతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. నగరంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలోని వీడియోకాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు పాల్గొన్నారు. కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి మాదక ద్రవ్యాల నివారణ, అమ్మకం వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత ఐదు నెలలుగా గంజాయి మత్తుపదార్థాల వినియోగంపై దృష్టి పెట్టామన్నారు. విజయవాడ పరిధిలోని గంజాయి వినియోగానికి హాట్‌స్పాట్‌లుగా గుర్తించిన ప్రాంతాలలో మాదక ద్రవ్యాల వినియోగించే ప్రాంతాలలో తనిఖీలను ముమ్మరం చేశామన్నారు. గంజాయి అమ్మకం నిర్వహించే వారిపై కఠిన చర్యలు నమోదు చేయాలని పోలీస్ శాఖను ఆదేశించామన్నారు. జిల్లాలోకి ఎటువంటి డ్రగ్స్ ప్రవేశించకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నామన్నారు. కళాశాలల స్థాయిలో విద్యార్థులకు డ్రగ్స్ వినియోగం వలన కలిగే దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. గంజాయి సరఫరా దారులను అదుపులోకి తీసుకుని వారిపై పిడి యాక్ట్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. గంజాయి వినియోగంచే వారిని అదుపులోకి తీసుకుని వారి ద్వారా వివరాలను సేకరించి జిల్లాకు గంజాయి సరఫరా చేసేవారిని గుర్తించి కేసులు నమోదు చేస్తున్నామన్నారు. పేదల నివాస ప్రాంతాలు, మురికి వాడలు, పాఠశాలలు, కళాశాలలో మత్తుపదార్థాల వినియోగిస్తే కలిగే దుష్ఫలితాలు, చట్టాలు, కేసులపై అవగాహన కల్పిస్తునట్లు కలెక్టర్ డిల్లీరావు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరించారు.



నివాళులర్పిస్తున్న కమిషనర్, మేయర్ తదితరులు

పోరాటయోధుడు అల్లూరి సీతారామరాజు

ప్రజాశక్తి-విజయవాడ

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు నగరపాలక సంస్థలో మంగళవారం ఘనంగా జరిగాయి. ముందుగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మేయర్, కమిషనర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం, స్వయం పాలన కోసం తన ప్రాణాలను ఫణంగా పెట్టిన యోధుడు అల్లూరి సీతారామరాజు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 53వ డివిజన్ కార్పొరేటర్ మహదేవ అప్పాజీ, అదనపు కమిషనర్ (జనరల్) ఎం.శ్యామల, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.రత్నావళి, సిటీ ప్లానర్ ప్రసాద్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ రవిచంద్, మేనేజర్ బి.శ్రీనివాస్ పాల్గొన్నారు. నగర పోలీస్ కమిషనర్ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ కాంతిరాణా టాటా, డిసిపిలు విశాల్ గున్ని, అజిత వెజెండ్ల పూలమాలలు వేసి ఘనంగా నివాళుర్పించారు.

ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి : కలెక్టర్

ప్రజాశక్తి మచిలీపట్నం అర్బన్

జిల్లా ప్రభుత్వాసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని, ఆసుపత్రిని అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు వైద్యాధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని సమావేశపు మందిరంలో నిర్వహించిన ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మచిలీపట్నం శాసన సభ్యులు పేర్ని వెంకట్రామయ్య(నాని)తో కలిసి పాల్గొని ఆసుపత్రి అజెండా అంశాలపై సమీక్షించారు. రూ.2.5 కోట్లతో ఆసుపత్రి అభివృద్ధి పనులకు సంబంధించిన డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచడం, మరుగుదొడ్ల నిర్మాణం, సీసీ రోడ్ల మరమ్మతులు, సివిల్, విద్యుత్ తదితర సౌకర్యాల ఏర్పాటుతో పాటు ఆసుపత్రిలోని ఆయా విభాగాలకు అవసరమైన వైద్య పరికరాల కొనుగోలుకు అవసరమైన నిధుల ఖర్చులపై వారు చర్చించారు. ఈ సమావేశంలో డిఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ జి. గీతాబాయి, డిసీహెచ్ఎస్ ఎస్.ఇందిరాదేవి, ప్రిన్సిపల్ విజయకుమారి, మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ చంద్రయ్య, ఆర్ఎంఓ డాక్టర్ నిరంజన కుమార్, తహసీల్దార్ శ్రీవిద్య, వైద్యులు, వైద్య సిబ్బంది, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ రాజబాబు

ఘనంగా వంగవీటి రంగా జయంతి

ప్రజాశక్తి-కంచికచర్ల:

మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహనరంగా 76వ జయంతి రాధా-రంగా మిత్ర మండలి ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక నెహ్రూ సెంటర్‌లో జాతీయ రహదారి పక్కన గల రంగా విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప్పు స్వామి, దేవిరెడ్డి విఘ్నేశ్వరరావు, శ్రీనివాసరావు, బివిఆర్, చాపా సత్యం పాల్గొన్నారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** కోదాడ రోడ్డులోని రంగా విగ్రహానికి ఎమ్మెల్యే సామినేని ఉదయభాను పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగే జయంతి వేడుకల్లో పాల్గొనేందుకు భారీ ర్యాలీగా తరలివెళ్లారు. టిడిపి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్, శ్రీరాం చిన్నబాబు, మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, మీసాల చిట్టిబాబు, కేళి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-నందిగామ:** అనాసాగరంలో రంగా విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్‌రావు, మాజీ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య వేర్వేరుగా పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలలో సొసైటీ అధ్యక్షులు పాములపాటి రమేష్, దేవేందర్ రెడ్డి, కర్రీ రవీంద్ర, ఆవుల విజయ్, నెలకుదుటి శివ నాగేశ్వరరావు, ప్రభుత్వ ఆసుపత్రి అభివద్ధి కమిటీ చైర్మన్ గుడివాడ సాంబశివరావు, సింగంశెట్టి మల్లి, ఏచూరి రాము, కాసర్ల లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సాయికుమార్‌కు నగర బహిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ:

నగరంలో శాంతి భద్రతలకు, సామాన్య ప్రజా జీవనానికి విఘాతం కలిగిస్తున్న కొత్తపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని పోలవరపు సాయికుమార్ ఏ అగ్గిపుల్ల సాయిని ఆరు నెలల పాటు నగరం నుండి బహిష్కరిస్తున్నట్లు నగర పోలీస్ కమిషనర్ క్రాంతి రాణా టాటా ఆదేశాలిచ్చారు. విజయవాడ కొత్తపేట రాజగిరి వారి స్ట్రీట్ ఏరియాకు చెందిన పోలవరపు సాయి కుమార్ ఏ అగ్గిపుల్ల సాయి అను వ్యక్తి వివిధ నేరాలకు సంబంధించి అరెస్ట్ అయ్యి జైలుకు వెళ్లి బయటకు వచ్చిన అనంతరం కూడా తమ నేర ప్రవత్తిని మార్చుకోకపోవడమే గాక, శాంతి భద్రతలకు విఘాతం కలుగజేస్తున్నందున సదరు వ్యక్తిని ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధి నుండి బహిష్కరించారు.

మధ్యాహ్న భోజనం భేష్

హనుమాన్ జంక్షన్ (గన్నవరం) : మధ్యాహ్న భోజనం చాలా రుచిగా ఉందని విద్యాశాఖ ప్రత్యేక అధికారి సురేష్ కుమార్ అన్నారు. మంగళవారం బాపులపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ప్రభుత్వం పిల్లలకు పౌష్టిక ఆహారం అందించేందుకు నూతన మెనూ విధానం తీసుకొచ్చిందన్నారు. దానిని సక్రమంగా అమలు చేయడంలో వంట ఏజెన్సీలు కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. ఉపాధ్యాయులు దగ్గర ఉండి పిల్లలకు భోజనం పెట్టించడం చాలా బాగుందన్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య బిరం

గన్నవరం : ప్రపంచ జనోనిస్ డే సందర్భంగా బుధవారం డిపార్ట్‌మెంట్ ఆఫ్ వెటర్నరీ క్లినికల్ కాంప్లెక్సు, పశువైద్య చికిత్సా సముదాయం, పశువైద్య కళాశాల, సిటీ వెటర్నరీ హాస్పిటల్ గన్నవరంలో ఉచిత యాంటీ రేబీస్ టీకాల వ్యాక్సినేషన్ క్యాంపు జరుగుతుందని డాక్టర్ కె.ఆదిలక్ష్మమ్మ తెలిపారు.

అల్లూరికి ఘననివాళి

ప్రజాశక్తి-యంత్రాంగం

విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు 126వ జయంతి వేడుకలను జిల్లావ్యాప్తంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్ (కృష్ణా) : దేశ స్వాతంత్ర్యం కోసం, స్వయం పాలన కోసం తన ప్రాణాలను ఫణంగా పెట్టి బ్రిటీష్ పరాయి పాలకులతో పోరాడిన అల్లూరి సీతారామరాజు త్యాగం గొప్పదని, స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ఎందరికో స్ఫూర్తి కలిగించిన ఆయన అమరత్వం అజరామరమని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు కొనియాడారు. కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరంలో అల్లూరి సీతారామరాజు 126 వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫణి ధూర్జటి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. **ఉంగుటూరు:** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి వి.సరోజిని, ఎంపిడిఒ జి.ఎస్.వి శేషగిరిరావు మాట్లాడారు. **గన్నవరం:** గుడ్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గన్నవరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. నూజివీడు మండల అధికారిగా ఉద్యోగోన్నతి పొందిన వి.ఎ.విజయకుమార్,ముసునూరు మండల విద్యాశాఖాధి కారిగా ఉద్యోగోన్నతి పొందిన బి.వి.వి.సుబ్బారావులను సత్కరించారు. గొల్లనపల్లి ప్రధానోపాధ్యయులు కొల్లి సత్య జగదీశ్వర రావు మాట్లాడారు. అధ్యక్షుడు డాక్టర్ చిప్పాడ చంద్రశేఖరరావు, దేవరపల్లి విక్టర్ బాబు మాట్లాడారు. నిడమర్తి నాగేశ్వర రావు పాల్గొన్నారు. **పెడన:** శ్రీ బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ కె.చంద్రశేఖర నివాళులర్పించారు. కళాశాల లైబ్రరీసైన్స్ అధ్యాపకులు పేరిశెట్టి నాగరవి, వి.నిరంజన్ రూపా నాగశ్రీ,శ్రీనుబాబు, గంగాధర్, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు. **మచిలీపట్నం రూరల్ :** మచిలీపట్నం మండలం తాళ్ళపాలెం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వి వి సత్యనారాయణ మాట్లాడారు. **మొవ్వ :** మండలంలోని కోసూరులో పామర్రు ఎంఎల్ఏ కైలే అనిల్ కుమార్ మాట్లాడారు. పెదపూడి సచివాలయంలో కూచిపూడి పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు తాతా రాంబాబు నివాళులర్పించారు. **గుడివాడ :** స్థానిక స్థానిక నూతన మున్సిపల్ కార్యాలయం సమీపంలోని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు నివాళులర్పించారు. వాసే మురళీ, సాయిన పుష్పవతి, యార్లగడ్డ సుధారాణి, గోర్ల శ్రీలక్ష్మి పాల్గొన్నారు.




నివాళులర్పిస్తున్న కలెక్టర్, జెసి, డిఆర్‌ఒ

పింగళి వెంకయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి-చల్లపల్లి

జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య వర్థంతిని ఘనంగా నిర్వహించారు. పింగళి వెంకయ్య జన్మస్థలం యార్లగడ్డ సందర్శించేందుకు వచ్చిన ప్రముఖ సినీనటుడు త్రిపురనేని సాయిచంద్ చల్లపల్లి మండలంలో మంగళవారం పర్యటించారు. మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్‌తో కలిసి చల్లపల్లి..యార్లగడ్డ గ్రామాల్లో పర్యటించారు. జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య 60వ వర్థంతి సందర్భంగా చల్లపల్లి..



యార్లగడ్డలోని వెంకయ్య విగ్రహాలకు నివాళులు అర్పించారు. యార్లగడ్డలోని గాంధీజీ, కస్తూరిభా విగ్రహాలకు, చల్లపల్లి మహాత్మాగాంధీ స్మృతివనంలో ధ్యానముద్రలోని అతిపెద్ద గాంధీజీ విగ్రహం వద్ద నివాళు లర్పించారు. పింగళి వెంకయ్య జీవిత విశేషాలు, పూర్వీకుల వివరాలు తెలుసుకున్నారు. మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడారు. చల్లప ల్లి సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి, ఎంపీపీ కోట విజయ రాధిక, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, పెదకళ్ళేపల్లి సర్పంచ్ అర్జా సంధ్యా రాణి, నేతలు గొర్రెపాటి వెంకట రామకృష్ణ, నిడమానూరి దిలీప్ కుమార్, షేక్ నభీ ఘోరి, వరదా హరిగోపాల్, తాతా ప్రదీప్, రావి చిట్టి, గోవాడ చంటి, తూటారం ప్రసాద్, రావి రాజేశ్వరరావు తదితరులు సాయిచంద్ ను సత్కరించారు.

రోగులకు పండ్లు, రొట్టెల పంపిణీ

అవనిగడ్డ : వైసిపి, టిడిపి ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు, జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య, స్వామి వివేకానంద, వంగవీటి మోహనరంగరావు జయంతి వేడుకలను మంగళవారం అవనిగడ్డలో ఆయా పార్టీల కార్యాలయాల్లో మంగళవారం నిర్వహించారు. వైసిపి కార్యాలయంలో ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీలంకమ్మ ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ అన్నపురెడ్డి రామదాసు ఆర్ధిక సహాయంతో అవనిగడ్డ ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో రోగులకు పళ్ళు రొట్టెలు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ; సింహాద్రి వెంకటేశ్వరరావు, రేపల్లి శ్రీనివాసరావు, రాజనాల మాణిక్యాలరావు, అన్నపురెడ్డి వెంకటస్వామి, షేక్ నజీర్ భాష, ఎస్.బాబురావు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గాంధీ క్షేత్రంలోని పార్టీ కార్యాలయం వేడుకలు నిర్వహించారు. టిడిపి మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు నేతృత్వంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ నివాళులర్పించారు. కొల్లూరు వెంకటేశ్వరరావు, యలవర్తి చిన్న, బర్మా శ్రీనివాసరావు, పులిగడ్డ నాంచారయ్య, కోట సాయి పాల్గొన్నారు.

పలుచోట్ల వీఎం రంగాకు నివాళి

ప్రజాశక్తి-యంత్రాంగం

మాజీ శాసనసభ్యులు వీఎం రంగా జయంతి కార్యక్రమాలు జిల్లాలోని పలు ప్రాంతాల్లో మంగళవారం జరిగాయి. పెదపారుపూడి : మాజీ శాసనసభ్యులు కీర్తిశేషులు వంగవీటి మోహనరంగారావు (రంగా) 76వ జయంతిని పురస్కరించుకుని మండలంలోని ఈదులమద్దాల గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి (చంటి) ఆధ్వర్యంలో నివాళు లర్పించారు. ఆ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ఎస్సీ విభాగం అధ్యక్షుడు కలపాల కిషోర్ మాట్లాడారు. దానబోయిన వెంకటనారాయణ, టిడిపి లీగల్ విభాగం మండల శాఖ అధ్యక్షుడు గొరిపర్తి రవికుమార్, మాజీ ఎంపీపీ కాజా విజయలక్ష్మి, నాయకులు కనుమూరి ఈశ్వరరావు, పరస కృష్ణ పాల్గొన్నారు. పమిడిముక్కల : మండలంలోని మంటాడ గ్రామంలో వీఎం రంగా విగ్రహానికి పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్‌కుమార్, ఎంపి అయోధ్య రామిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంటాడ గ్రామ సర్పంచ్ నందమూరి వీరమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు మేరుగు లక్ష్మి, వైసిపి నాయకులు యేనుగు మస్తానరావు, మర్రి దుర్గారావు, గరికపాడు బుజ్జి, కొడాలి రాంబాబు, శివరామకష్ణ, రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంబపు రాంబాబు, వెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ ప్రతినిధి కోటేశ్వరరావు, ముల్లపూడి గ్రామ సర్పంచ్ పక్కాల అంజిబాబు, మంటాడ గ్రామ కార్యదర్శి స్వామి, సత్యనారాయణ పాల్గొన్నారు. **బంటుమిల్లి :** బంటుమిల్లిలో వైసిపి నాయకుడు సుజ్ఞానం మహేష్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. మల్లేశ్వరం ఎంపిటిసి పిటిటి వీరబాబు, బొర్రా రమేష్, సుజ్ఞానం జనార్ధనరావు, కందుల నాగేశ్వరావు, బద్రి నాగార్జున, గౌరిశెట్టి నాని, రాంబాబు పాల్గొన్నారు. **గన్నవరం :** గన్నవరం నియోజకర్గ కాపు ఐక్య సమ్మేళనం అధ్యక్షుడు తోట వెంకయ్య ఆధ్వర్యంలో నివాళులప్పించారు. దామెర్ల సీతారామయ్య, పామర్తి మాధవరావు, మాదల వెంకటేశ్వరరావు, సుబ్బారావు పాల్గొన్నారు. **గుడివాడ :** రంగా విగ్రహాలకు మాజీ మంత్రి ఎమ్మెల్యే కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, టిడిపి నాయకుడు వెనిగండ్ల రాము, కాపు సేవ సమితి అధ్యక్షులు నల్లగంచి వెంకటరాంబాబు నివాళు లర్పించారు.



గుడివాడలో



గన్నవరంలో



పమిడిముక్కలలో

ముంపునకు కొట్టుకుపోయిన వరినాట్లు

ప్రజాశక్తి-మొవ్వ

ఒకవైపు పంట కాలవ నీరు, మరొకవైపు వర్షపు నీరుతో మంపుకు గురై వరి నాటు వేసిన పొలం జలమయంగా మారింది. దీంతో ఆ కౌలు రైతు పాట్లు వర్ణనాతీతంగా ఉన్నాయి. ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే కౌలు రైతును ఉసూరుమనిపించిన ఘటన కూచిపూడి రెవేన్యూ గ్రామ పరిధిలో చోటుచేసుకుంది.పెదపూడి గ్రామానికి చెందిన కామిశెట్టి వెంకటేశ్వరరావు కూచిపూడి గ్రామంలోని పొలం కౌలుకు చేస్తున్నాడు. ఈ నెల ఒకటో తారీఖున వరి నాటు వేశారు. ఆ రాత్రి పొలం సమీపంలోని పంట కాలవలో నీరు పొలంలోకి చేరింది. దానికి తోడు సోమ, మంగళవారాల్లో రెండు రోజుల పాటు కురిసిన వర్షం నీటితో ముంపుకు గురై పొలం సముద్రంగా మారింది. దీనితో నాటిన వరి మొత్తం కొట్టుకుపోయింది. ఆ రైతువేలాది రూపాయలు నష్టపోయాడు. ఇప్పట్లో పొలంలో నీరు పోయే అవకాశం లేదనీ, తిరిగి నారు కొని నాట్లు వేయలేని పరిస్థితి తనదని వాపోయాడు. అధికారులు స్పందించి ముంపు నివారణా చర్యలు చేపట్టాలని కోరుతున్నాడు.




మునిగిన నారును చూపిస్తున్న కౌలు రైతు

జగనన్న సురక్ష క్యాంపులు

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలోని పలు ప్రాంతాల్లో జగనన్న సురక్ష ప్రత్యేక కార్యక్రమాలు మంగళవారం జరిగాయి. పెదపారుపూడి : మండలంలో వెంట్రప్రగడ1వ సచివాలయం పరిధిలో వాలంటీర్ల ద్వారా అర్జీలు పెట్టుకున్న వ్యక్తులకు 279 ధ్రువపత్రాలను ఎంపీపీ గోగం సురేష్, జడ్పిటిసి మండవ దేదీప్య, ఎంపిటిసి జాజుల శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ అప్పికట్ల ఆశాజ్యోతి ల చేతుల మీదుగా ధ్రువపత్రాలను పంపిణీ చేసినట్లు ఎంపీడీవో టి.సీతా మహాలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వి.నాగభూషణం, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చీకుర్తి వరప్రసాద్, పంచాయతీ కార్యదర్శి సాగర్‌రాణి, వీఆర్వోలు చాట్ల అజయ్, వెంకట్, ప్రసాద్ పాల్గొన్నారు. పెనమలూరు : కానూరు 4 సచివాలయంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో వైఎస్సార్ తాడిగడప పురపాలక సంఘం కమిషనర్ బి.ఆర్.ఎన్. ప్రకాశరావు, మైనార్టీ నాయకులు సిద్ధిక్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు. **గుడ్లవల్లేరు :** మండలంలోని చంద్రాల గ్రామ సచివాలయంలో శిబిరాన్ని నిర్వహించారు. ధ్రువపత్రాలను ఉచితంగా అందజేశారు. మండల పరిషత్ అధ్యక్షులు కొడాలి సురేష్,మండల పరిషత్ ఉపాధ్యక్షులు శాయన వెంకట పూర్ణ రవి కుమార్, నిమ్మగడ్డ కుటుంబరావు, సర్పంచ్ కె.అర్జున రావు, ఉప సర్పంచ్ శ్రీనివాసరావు, చిన్నగున్నూరు సర్పంచ్ కోటప్రోలు శివ నాగ జయ ప్రసాద్, ఎంపిడిఒ దారపు శ్రీనివాస్, మండల తహశీల్దారు అబ్దుల్ రెహమాన్ మస్తాన్, మండల డిప్యూటి తహశీల్దారు కనకదుర్గ, పంచాయతీ కార్యదర్శి వి.ఎలిషారావు, సచివాలయ, పంచాయతీ సిబ్బంది, వాలంటీర్లు, లబ్దిదారులు పాల్గొన్నారు. **పమిడిముక్కల :** పమిడిముక్కల మండలంలోని కపిళేశ్వరపురంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో లబ్ధిదారులకు పత్రాలు అందజేశారు. ఎంపిడిఒ సుధా ప్రవీణ్ మాట్లాడారు. తహశీల్దార్ బి.రాజ్యలక్ష్మి, కపిలేశ్వరం సర్పంచ్ జి.నాగమణి, గ్రామ కార్యదర్శి విద్యాధర్, సచివాలయ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.





ఎన్ఆర్ఐ రంగనాథ్ బాబుకు సత్కారం

ప్రజాశక్తి-ఘంటసాల

ప్రవాస భారతీయులు గొర్రెపాటి రంగనాథ్‌బాబును టీడీపీ నాయకులు పరుచూరి సుబాష్ చంద్రబోస్ మంగళవారం ఘనంగా సత్కరించారు. అమెరికా నుంచి స్వగ్రామం ఘంటసాలకు వచ్చిన రంగనాథ్ బాబును సుభాష్ చంద్రబోస్, పలువురు టీడీపీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి ఇటీవల తానా తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా వారు ఉత్తమ సమాజ సేవకుని అవార్డును గొర్రెపాటి రంగనాథ్ బాబుకు ప్రకటించటం పట్ల అభినందనలు తెలుపుతూ దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, గొర్రెపాటి చంద్రశేఖరరావు, గ్రామ ఉపసర్పంచ్ అయినపూడి భానుప్రకాష్, యార్లగడ్డ వీరభద్రరావు, అంబటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి
www.prajasakti.com
కృష్ణాజిల్లా
బుధవారం
5 జులై 2023



యాత్రకు ఘన స్వాగతం














విరాళాలు అందజేత

ఆద్యంతం ఆకట్టుకున్న నేతల ప్రసంగాలు

చివరి వరకు శ్రద్ధగా ఆలకించిన ప్రజలు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి, విజయవాడ

విజయవాడ నగరంలోని ధర్నా చౌక్‌లో మంగళవారం పోలవరం నిర్వాసితుల పోరు కేక మహాపాదయాత్ర ముగింపు సందర్భంగా భారీ బహిరంగ సభ జరిగింది. మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమైన సభ 3 మూడు గంటల వరకూ సాగింది. ఈ సభలో తొలుత అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి మాజీ మంత్రి, మాజీ ఎంపి వడ్డే శోభనాద్రీశ్వరరావు, దొడ్డి కొమరయ్య చిత్రపటానికి సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. ఈ సభలో సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణలకు గిరిజన సాంప్రదాయ తలపాగాలను మైదాన ప్రాంత గిరిజన సంఘం నేతలు శ్రీరామ్ శ్రీనివాసరావు, బి.గోపిరాజు, వి.కోటానాయక్, గిరిజన ఉద్యోగ సంఘాల రాష్ట్ర కన్వీనర్ జె.బాలాజీ నాయక్ అలంకరించారు. సభలో సిపిఎం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శులు వి.శ్రీనివాసరావు, కె.రామకృష్ణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, ఇతర వామపక్ష పార్టీల నాయకులు, ప్రత్యేక హోదా సాధన సమితి జెఎసి చైర్మన్ చలసాని శ్రీనివాస్, అమరావతి జెఎసి నాయకులు ఎ.సుధాకర్ తదితరులు పాల్గొని పోలవరం నిర్వాసితుల సమస్యలపై చేసిన ప్రసంగాలు విశేషంగా ఆలోచింప చేశాయి. ఈ ప్రసంగాలు తరలి వచ్చిన సిపిఎం శ్రేణులు, గిరిజనులు, ప్రజల్లో ఉత్సాహాన్ని నింపాయి.







భారీగా తరలి వచ్చిన సిపిఎం, ప్రజా సంఘాల శ్రేణులు, గిరిజనులు

ఎన్‌టిఆర్, కృష్ణా, ఏలూరు, అల్లూరి సీతారామరాజు, గుంటూరు జిల్లాల నుంచి వేలాదిగా సిపిఎం, ప్రజా, కార్మిక, ఉద్యోగ, యువజన, విద్యార్థి, మహిళా సంఘాల శ్రేణులు, గిరిజనులు తరలివచ్చారు. ద్విచక్రవాహనాలు, మినీ వ్యాన్‌లు, లారీలు, ఆటోల్లో తరలి వచ్చిన వేలాది ప్రజలతో ధర్నా చౌక్ రోడ్డు కిక్కిరిసిపోయింది. 15 రోజులపాటు ఎండనక, వాననక, రేయనక పగలనక 400 కిలోమీటర్ల సాగిన మహా పాదయాత్రకు ఆయా ప్రాంత ప్రజల నుంచి విశేష ఆదరణ లభించిందని, నిర్వాసితుల సమస్యల పట్ల సానుకూలత వ్యక్తమైందని నేతల ప్రసంగాల్లో స్పష్టమైంది. మూడు లక్షల మంది గిరిజన ఆదివాసీ నిర్వాసితుల న్యాయమైన సమస్యపై సాగిన ఈ మహాపాదయాత్ర మైదాన ప్రాంత ప్రజల్లోనూ సానుకూలత వ్యక్తమైందనేందుకు బహిరంగ సభకు భారీగా తరలివచ్చిన జనమే సాక్ష్యంగా నిలిచారు. పాదయాత్ర సాగిన దారిపొడవునా దాతలు వివిధ రూపాల్లో సహాయ సహకారాలు అందించిన తీరును సభలో నేతలు ప్రస్తావించారు. భోజన సదుపాయాలు, మంచినీరు, వసతి, రవాణా, దుస్తులు, చెప్పులు తదితరాలను దాతలు పెద్దఎత్తున అందించి ఈ పాదయాత్రకు మద్దతుగా నిలిచారు. వేదికపై ఉన్న బివి.రాఘవులు, వి.శ్రీనివాసరావు తదితర నేతలకు సిఐటియు, ఎపి ఆశ వర్కర్స్ యూనియన్, రజక వృత్తిదారులు, భవన నిర్మాణ కార్మిక సంఘం తదితర సంఘాల నాయకులు పోరుకేక యాత్రకు ఆర్థిక తోడ్పాటును అందించారు. సభకు ముందు ఆదివాసీలు, ప్రజానాట్యమండలి కళాకారులు చేసిన నృత్య ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. పోలవరం నిర్వాసితుల సమస్యలపై ప్రజానాట్యమండలి కళాకారులు గేయాలు ఆలపించారు. సభా ప్రాంగణం మొత్తం ఎర్ర జెండాలతో రెపరెపలాడింది. పోలవరం నిర్వాసితుల సమస్యను సమగ్రంగా పరిశీలించి పరిష్కరించకపోతే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరుతప్పదని సభ హెచ్చరించింది.



హోరెత్తిన పోరుకేక

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి, విజయవాడ

'పోలవరం నిర్వాసితుల పోరుకేక' రాష్ట్ర రాజధాని ప్రాంతం విజయవాడలో హోరెత్తింది. నగరంలో ఎర్ర సైన్యం కథం తొక్కింది. ఎర్ర చొక్కాలు, ఎర్ర చీరలు, ఎర్ర జెండాలు, మెడలో ఎరుపు, ఆకుపచ్చ కండువాలతో మంగళవారం వందలాది మందితో సాగిన ప్రదర్శన ఆకట్టుకుంది. తలపై కొమ్ములు, చేతిలో డోలు వాయిద్యాలు, ఆదివాసీల తలపాగాలతో గిరిజన సంస్కృతి ఉట్టిపడేలా చేసిన నృత్యాలతో ముందుకు సాగింది. సోమవారం సాయంత్రం విజయవాడ సింగ్‌నగర్ డాబాకొట్ల సెంటర్‌కు చేరుకున్న పోలవరం నిర్వాసితుల పోరుకేక మహాపాదయాత్ర...15వ రోజు మంగళవారం విజయవాడ ధర్నా చౌక్‌లో ముగిసింది. తొలుత పాదయాత్ర బృందంలోని 351 మందికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, కె.శ్రీదేవి, సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణారావు కండువాలను కప్పి పాదయాత్రను ప్రారంభించారు. ఈ యాత్రకు విజయవాడ నగరంతోపాటు ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లా నుండి సిపిఎం శ్రేణులు, శ్రేయోభిలాషులు, సిఐటియు, అనుబంధ సంఘాల శ్రేణులు పెద్దఎత్తున డాబాకొట్ల సెంటర్‌కు చేరుకుని స్వాగతం పలికాయి. మెడలో ఎర్ర, పచ్చ కండువాలు ధరించి, చేతిలో పార్టీ జెండాలు చేబూని ఎంతో క్రమశిక్షణాయుతంగా సాగిన ఈమహాపాదయాత్ర అగ్రభాగాన యాత్ర రథసారథి వి.శ్రీనివాసరావు, వి.వెంకటేశ్వర్లు, మంతెన సీతారామ్, సిహెచ్.బాబూరావు, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ, కార్యదర్శివర్గ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, కె శ్రీదేవి తదితర నేతలు ఉన్నారు. నేతలను వందలాది మంది బృందం సభ్యులు, పార్టీ శ్రేణులు అనుసరించారు. పోలవరం వల్ల సర్వం కోల్పోతున్న గిరిజనుల బాధలు, పాలకుల విధానాలు తెలిపే పాటలతోపాటు ప్రజానాట్యమండలి కళాకారులు యాత్రకు ఊపునిచ్చేలా డిజె సౌండ్‌లో వివిధ రకాల పాటలను పాడుతూ ముందుకు సాగారు. ఎర్ర జెండా రెపరెపలతో యాత్ర సాగింది. ఈ యాత్ర డాబాకొట్లు సెంటరు, సింగ్‌నగర్ ఫ్లైవోవర్, బుడమేరు వంతెన, ముత్యాలంపాడు గవర్నమెంట్ ప్రెస్, సత్యనారాయణపురం భగత్‌సింగ్ రోడ్డు, ఫుడ్ జంక్షన్ (బిఆర్‌టిఎస్ రోడ్), ఘంటసాల సంగీత కళాశాల, దుర్గాపురం, సాంబమూర్తి రోడ్, డిమార్ట్ మీదుగా సభాస్థలి అయిన అలంకార్ సెంటరులోని ధర్నా చౌక్‌కు చేరింది. బుడమేరు వంతెన వద్ద అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పాదయాత్ర రథసారథి వి.శ్రీనివాసరావు, ఎపి విభజన హామీల సాధన సమితి అధ్యక్షులు చలసాని శ్రీనివాస్, సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ తదితర నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఫుడ్ జంక్షన్ సెంటర్లో రేలా రేలా అంటూ ఆదివాసీ గిరిజన మహిళలతో కలిసి సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు తలపై కొమ్ములు ధరించి చేసిన నృత్యాన్ని ప్రజలు ఆసక్తిగా తిలకించారు. నగరంలో మొత్తం 4.5 కిలో మీటర్లు సాగిన ఈ యాత్ర ఆద్యంతం ఎంతో ఉత్సాహంగా సాగింది. ఎక్కడా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా దాడి పొడవునా రోప్‌వే ద్వారా పాదయాత్ర సాగినంత దూరం పార్టీ నాయకులు, కార్యకర్తల జాగ్రత్తలు తీసుకున్నారు. ఇటీవల కాలంలో ఇటువంటి మహాపాదయాత్ర చూడలేదని నగర వాసులు వ్యాఖ్యానించడం కనిపించింది. గవర్నమెంట్ ప్రెస్ వద్ద సిపిఎం నాయకులు మోతీ, కృష్ణమూర్తి, కృష్ణయ్య, నాగరాజు, ఎంబి.నాధన్ యాత్ర బృందంలోని నేతలకు పూలమాలలు వేశారు. పాద యాత్ర బృందంపై పూలవర్షం కురిపించి స్వాగతం పలికారు. సత్యనారాయణపురం మారుతీ గ్యాస్ కంపెనీ సెంటర్లో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు సోమేశ్వరరావు, సెంట్రల్ సిటీ నాయకులు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు, కార్యకర్తలు పాదయాత్ర బృందంపై పూలవర్షం కురిపించారు. ఫుడ్ జంక్షన్ సెంటర్‌లో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.అజయ్, ఆటోవర్కర్స్ యూనియన్ నాయకులు హనుమంతరావు తదితరులు పూలుజల్లి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అల్లూరి సీతారామరాజు వంతెన వద్ద దుర్గాపురం ప్రాంతానికి చెందిన ఆర్.కోటేశ్వరరావు, ఎం.శివ, సాంబశివరావు తదితరులు పూలు చల్లారు.

విజయవాడలో కదం తొక్కిన ఎర్రసైన్యం

పోలవరం నిర్వాసితుల మహా పాదయాత్రకు ఘన స్వాగతం

అడుగడుగునా పూలవర్షం

మహా పాదయాత్ర హైలెట్స్

- పోలవరం నిర్వాసితుల మహాపాదయాత్రతో ఎరుపెక్కిన విజయవాడ వీధులు
- అడుగులో అడుగు వేస్తూ సాగిన పోరుకేక పాదయాత్ర
- ఆకట్టుకున్న గిరిజనుల కోయ నృత్యాలు
- గిరిజనులతో కలిసి నృత్యం చేసిన బివి.రాఘవులు, వి శ్రీనివాసరావు, కెఎస్ లక్ష్మణరావు, బి.వెంకటేశ్వర్లు
- పాదయాత్ర బృందానికి సిపిఎం శ్రేణులు, సిఐటియు, ఇతర సంఘాలు అడుగడుగునా ఘన స్వాగతాలు, పలు ప్రాంతాల్లో పూల వర్షం
- డాబాకొట్లు సెంటరు నుండి సభాస్థలికి చేరుకునేందుకు మూడున్నర గంటల సమయం పట్టింది
- నాలుగు గంటల పాటు సాగిన నేతల ప్రసంగాలు
- పలు జిల్లాల నుంచి తరలి వచ్చిన గిరిజనులు, సిపిఎంశ్రేణులు
- వచ్చిన జనంతో కిక్కిరిసిన ధర్నా చౌక్
- క్రమశిక్షణాయుతంగా సాగిన పాదయాత్ర
- పోలవరం నిర్వాసితుల పట్ల ప్రభుత్వాల వైఖరిని ఎండగట్టిన ఆయా పార్టీల నేతలు
- పాదయాత్రలో 12 సంవత్సరాల బాలికల నుంచి 70 ఏళ్ల వృద్ధుల వరకు పాల్గొన్నారు.
- 15 రోజుల పాటు 400 కిలోమీటర్ల మేర పాదయాత్ర సాగింది.















మెమొంటోలు అందజేత


























ఇది ఆరంభమే

పోలవరం పోరు కేక మహా పాదయాత్ర బహిరంగ సభలో నేతలు

ప్రజాశక్తి-విజయవాడ ప్రతినిధి

పోలవరం పోరుకేక పాదయాత్ర ఆరంభం మాత్రమేనని పలువురు నేతలు అన్నారు. నిర్వాసితులకు న్యాయం చేకూరేంత వరకు పోరాటం ఆగదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. 15 రోజుల్లో స్పందించకపోతే మరో పోరాటానికి కార్యాచరణ రూపొందిస్తామని హెచ్చరించారు. పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోరుతూ సిపిఎం చేపట్టిన పోలవరం పోరుకేక మహాపాదయాత్ర ముగింపు సభ మంగళవారం విజయవాడ ధర్నా చౌక్‌లో జరిగింది. సభ ఆద్యంతం ఉత్సాహంగా సాగింది. నేతలు, కార్యకర్తలు, నిర్వాసితులు చివరి వరకూ ఉండి సభను విజయవంత చేశారు. దీనికితోడు వాతావరణం కూడా సహకరించింది. తొలుత కాస్త తుంపర్లు పడినా తర్వాత తెరపిచ్చింది. మరోవైపు పోలవరం, రంపచోడవరం తదితర ప్రాంతాల నుంచి వందలాది మంది నిర్వాసితులు తరలి వచ్చారు. జూన్ 20వ తేదీన నెల్లిపాకలో ప్రారంభమైన మహా పాదయాత్ర జూలై 4 విజయవాడలో ముగిసింది. సుదీర్ఘంగా 400 కిలో మీటర్ల పాటు చేపట్టిన యాత్రలో సగటున రోజుకు 500 మంది వరకు పాల్గొన్నారు. వీరిలో అధికులు యువకులే ఉన్నారు. 70 ఏళ్ల వృద్ధులు, 120 మంది వరకు మహిళలు సైతం పాల్గొనడం గమనార్హం. మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు జన్మదినం, దొడ్డి కొమరయ్య వీర తెలంగాణ కోసం అమరుడైన దినం జూన్ 4న పోరు కేక ముగింపు సభ నిర్వహించడం విశేషం. పాదయాత్ర విశేషాలను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు వివరించారు. పాదయాత్రకు వివిధ ప్రజా సంఘాలు సంఘీభావం తెలుపుతూ విరాళాలు కూడా అందించాయి. సిఐటియు రాష్ట్ర కమిటీ రూ.5 లక్షల చెక్కును బివి రాఘవులు, వి శ్రీనివాసరావులకు అందించారు. అలాగే ఏపి ఆశా వర్కర్ల యూనియన్ నేతలు రూ.25 వేలు, సివిల్ సప్లైస్ హమాలీ యూనియన్ నేతలు రూ.20 వేలు, పంచాయతీ వర్కర్స్ యూనియన్ నేతలు రూ.10వేలు, రజక వృత్తిదారుల సంఘం నేతలు రూ.3వేలు పాదయాత్రకు సంఘీభావం తెలుపుతూ విరాళాలు అందించారు. సభ ఆరంభానికి ముందు కళాకారుల నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పాదయాత్రలో కళాకారుల బృందాలు కీలక పాత్ర పోషించాయి. నిర్వాసితుల గ్రామాలకు సంబంధించి దాదాపు 30 మందితో కలిపి ఏర్పాటు చేసిన బృందం కేవలం మూడు రోజుల్లోనే నృత్యాలు నేర్చుకుని ప్రదర్శించడం విశేషం. వీరికి తర్ఫీదు ఇవ్వడంలో ఎపి ప్రజా నాట్య మండలి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మంగరాజు, అనిల్ కృషి చేశారు. పాదయాత్ర ఆద్యంతం ఈ కళా బృందాలు పాటలు, నృత్యాలతో వందలాది ప్రదర్శనలు ప్రదర్శించి ఉత్సాహం నింపాయి. ప్రత్యేకంగా జంగారెడ్డి గూడెం ప్రదర్శన ఆకట్టుకుంది. పాదయాత్రలో పాల్గొన్న పది బృందాల దళ నాయకులు బొప్పన కిరణ్, ఎం.నాగమణి, పల్లం వెంకట్, పల్లం రామకృష్ణ, లక్ష్మి, సీతారామయ్య, లోతా రాంబాబు, వాణిశ్రీలను అభినందిస్తూ రాష్ట్ర నాయకులు మెమెంటోలు అందజేశారు. సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి రవి వందన సమర్పణ చేశారు.


సభకు హాజరైన ప్రజలు


యాత్రకు ఎస్‌ఎఫ్‌ఐ స్వాగతం


సభా వేదికపై కళాకారుల ఆటపాట



పలుచోట్ల అల్లూరి జయంతి

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలోని పలుచోట్ల మంగళవారం మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 126 జయంతి నిర్వహించారు. బిషప్ అజ్రయ్య హైస్కూల్ జరిగిన అవగాహనా సభకు ముఖ్యఅతిథిగా ఆంధ్రా లయోలా కళాశాల రిటైర్డ్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ గుమ్మా సాంబశివరావు హాజరయ్యారు. సభాధ్యక్షులుగా అమరావతి బాలోత్సవ కార్యదర్శి పి.ఐజాక్ న్యూటన్, స్కూల్ టీచర్ లిదియ పాల్గొని ప్రసంగించారు ఈ కార్యక్రమంలో 250 మంది విద్యార్థినిలు పాల్గొన్నారు. సత్యనారాయణపురంలోని చిత్త రంజన్ గ్రేడ్ -2 శాఖా గ్రంథాలయంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అల్లూరి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రంథాలయ అధికారి పి.సంపత్ కుమార్, సిబ్బంది కె.కె.ప్రణీత, వి.అమరేశ్వరీ పాల్గొన్నారు. గవర్నర్‌పేటలోని ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో ఉమ్మడి కష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ తిప్పరమల్లి జమల పూర్ణమ్మ తదితరులు అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. గ్రంథాలయ అధికారి కె.రమాదేవి, వైధనలక్ష్మి, కె.రాంబాబు , కుమార్, దుర్గాంబ పాల్గొన్నారు. స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ఎందరికో స్ఫూర్తి కలిగించిన అల్లూరి సీతారామరాజు అమరత్వం అజరామరమని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం, స్వయం పాలన కోసం తన ప్రాణాలను ఫణంగా పెట్టి బ్రిటీష్ పరాయి పాలకులతో పోరాడిన అల్లూరి త్యాగం గొప్పదని, స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ఎందరికో స్ఫూర్తి కలిగించారని కొనియాడారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు 125 వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు.

Court Notice

In the court of the Principal Junior civil judge at Nuzvid
O.S No: 182/2016
Between:-
Boddu Bhaskara Rao ...Plaintiff
And
Gogulamudi Rajeswari (died) & others..... Defendants.
To,
2.Gogulamudi Krishna Kishore, S/o Late Prakasa Rao, Hindu, aged 26 years R/o Lankapalli, (v) Ungutur (M) Krishna (Dt)
3.Tadepalli Krishna Priya W/o Siva Nagendra Babu@ Ravindra Babu, D/o late PrakasaRao, Hindu aged 24 years, R/o Boruvancha Village Nuzvid Mandal, Eluru district...2&3 Defendants

పై నెంబరు దావాలో 2వ మరియు 3వ ప్రతివాదులకు సమన్లు అమలు నిమిత్తం ది.20-07-2023,తేదికి వాయిదా అయి ఉన్నది. సదరు వాయిదా రోజున పైకోర్టు వారి యెదుట ఉదయం 10-30ని॥లకు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ, హాజరై అక్షేపణలు తెలువుకొనగలరు, లేని యెడల మీ పరోక్షమున దావా తీర్మానము జరుపబడును అని యిందుమూలంగా తెలియపర్చడమైనది.
వాయిదా తేది 20-07-2023
ఇట్లు
Seelam VenkateswaraRao,
Advocate for petitioner,
Gunadala, Vijayawada-520008. Ph: 9949894490

మహారాజశ్రీ 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు : కాకినాడ
O.S. No. 738/2022
Between :
ద్వారంపూడి విజయ భాస్కర్ రెడ్డి...వాది
మరియు
మగులూరి రాజేష్, S/o. రాజారావు,
O/o. పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంట్,
పెదన మున్సిపాలిటీ, పెదన, కృష్ణా జిల్లా.
...ప్రతివాది

పై దావాలో శ్రీ కోర్టువారు మీకు ఎన్నిసార్లు సమన్లు పంపియున్ననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. **ది. 28-07-2023 ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు గానీ, మీ ప్లీడరు గారి ద్వారా గానీ శ్రీ కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. అట్లు కానిచో మీ పరోక్షంగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

|| By Court Order ||
M.R. SHARIEF
P. SATISH KUMAR
Advocates
#12-2-25, Dantuvari Street,
KAKINADA. Cell: 9948666679

మహారాజశ్రీ విజయవాడ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టు నందు
S.O.P. No. 14/2023
Between
తుమ్మల శ్రీనివాసరావు ... పిటీషనర్
అండ్
నిల్ ... రెస్పాండెంట్

పైన ఉదహరించిన S.O.P. No. 14/2023 నందు పిటీషనర్ అయిన తుమ్మల శ్రీనివాసరావుగారి తల్లి గారైన తుమ్మల విజయ కస్తూరి గారు ది. 7-5-2021న మరణించినారు. మరియు వారి తండ్రి గారైన లేటు తుమ్మల బాపారావు గారు తుమ్మల విజయ కస్తూరి గారి కంటే ముందుగానే అనగా ది. 28-6-2011న మరణించినారు. లేటు తుమ్మల విజయకస్తూరి, W/o లేటు తుమ్మల బాపారావు గారికి M/s. SMC Global Securities Limited, Secunderabad వద్ద కల డీమ్యాట్ అకౌంట్ నందు వివిధ కంపెనీలకు సంబంధించిన కొన్ని షేర్స్ కలవు. ఆమె మరణానంతరం, వారికి ఏకైక వారసుడైన పిటీషనర్ తుమ్మల శ్రీనివాసరావు గారు తన పేరున షేర్స్ ట్రాన్స్‌ఫర్ చేసుకొనుటకుగాను, వారసుడిగా, సక్సెషన్ సర్టిఫికేట్ ఇప్పించవలసినదిగా కోరుతూ పై నెంబరు పిటీషన్‌ను దాఖలు చేసియున్నారు. సదరు S.O.P. No. 14/2023 పిటీషన్‌ను శ్రీ కోరుట్వఆరు ది. 24-7-2023కు వాయిదా వేసియున్నారు. కావున ఎవరికైనను పై నెంబరు పిటీషన్‌పై ఎటువంటి అభ్యంతరములు లేదా ఆక్షేపణలు, క్లెయిమ్‌లు ఉన్న యెడల ది. 24-7-2023న ప్రత్యక్షంగా గానీ, లేదా ప్లీడరుగారి ద్వారా కాని శ్రీ కోర్టువారి ముందు హాజరయ్యి ఏమైనా అభ్యంతరములు వున్న యెడల శ్రీ కోర్టువారికి తెలుపగలరు. అని యావన్మందికి తెలియపరచడమైనది. లేనియెడల పై నెంబరు పిటీషన్‌పై ఎవరికి ఎట్టి అభ్యంతరములు లేవని పరోక్షంగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
విజయవాడ
ది.05-07-2023
చనుమోలు జగదీష్,
అడ్వకేట్,
డోర్‌నెం. 29-14-24, ఫస్ట్‌ఫ్లోర్,
ఐ.వి.ప్యాలెస్ ఎదురు, ప్రకాశంరోడ్డు,
గవర్నరుపేట, విజయవాడ-2.
ఫోన్ : 9866682222

మహారాజశ్రీ విజయవాడ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు నందు
S.O.P. No. 16/2023
Between
గండి దుర్గారావు ... పిటీషనర్
మరియు
నిల్ ... రెస్పాండెంట్లు

పిటీషనరు అయిన గండి దుర్గారావు తన దత్తత తల్లి అయిన గండి రమణమ్మ W/o మరిడిరావు దక్షిణ మధ్య రైల్వే నందు సీనియర్ కళాసీగా తుని, Senior Section Engineer Works వారి క్రిందపనిచేయుచూ, సర్వీసు నందు కొనసాగుచూ ది. 30-4-2016న ఇంటెస్టేటుగా మరణించినందున, దక్షిణ మధ్య రైల్వే, సీనియర్ డివిజనల్ పర్సనల్ ఆఫీసు, విజయవాడ నుండి రావలసిన డెత్ బెనిఫిట్స్ రూ.20,72,403/-లు పొందుటకు గాన సక్సెషన్ సర్టిఫికెట్ ఇప్పించవలసినదిగా కోరుచూ పై నెంబరు పిటీషన్‌ను దాఖలు చేసియున్నారు. ఇట్టి పిటిషన్ శ్రీ కోర్టువారు ది. 19-7-2023కు వాయిదా వేసియున్నారు. కావున ఎవరికైనను పై నెంబరు పిటీషన్‌పై ఏవేని అభ్యంతరములు లేదా ఆక్షేపణలు, క్లెయిమ్‌లు వున్న యెడల పై తెలిపిన తేదీన అనగా ది. 19-7-2023న ప్రత్యక్షంగా గానీ, లేదా ప్లీడరుగారి ద్వారా గానీ హాజరయి అభ్యంతరములు తెలుపగలరు. లేనియెడల పై నెంబరు పిటీషన్‌పై ఎవరికి ఎట్టి అభ్యంతరములు లేవని పరోక్షంగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
విజయవాడ
ది.03-07-2023
గోలి నరసింహారావు,
గోలి రమాదేవి,
అడ్వకేట్స్,
డోర్ నెం.32-13-1/3, అంజయ్యవీధి,
శివాలయం దగ్గర, మొగల్‌రాజపురం,
విజయవాడ-10.
సెల్ : 9700846688, 9848220034, 9948441233

BEFORE THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL-CUM-XVI ADDITIONAL DISTRICT JUDGE AT NANDIGAMA
M.V.O.P.No. 15 / 2023
Between:
Kotte Himavathi and two others
PETITIONERS.
And
Pesaramalli Rajyamma and one another
RESPONDENTS.
To,
Pesaramalli Rajyamma W/o Asirvadam, Hindu, aged about 61years, Owner of Motor Cycle bearing No. AP 39 GM 4877, R/o Door No.3-117, Harijanawada, Penuganchiprolu Village and Mandal, NTR District.

పై నెంబరు ఓ.పిలో మీరు1వ రెస్పాండెంట్ అయివుండి, మీకు ఎన్ని మార్లు నోటిసులు పంపించి యున్నను నోటిసులు అమలు జరగనందున శ్రీ కోర్టు వారు 1వ రెస్పాండెంట్ అయిన మీకు నోటిసు అమలుజరుపుటకు గాను పత్రికా ప్రకటన ద్వారా నోటిసు అమలు చేయుటకుగాను ది18.07.2023వ తేదినకు తమరి హాజరు నిమిత్తం వాయిదా ఇచ్చి వున్నారు. కావున పైన తెలియ చేసిన తేదినకు మీరు స్వయముగా గాని లేక న్యాయవాది ద్వారా గాని హాజరు అయి మీకు గల ఆక్షేపణలు శ్రీ కోర్టు వారికి తెలియ చేసుకోనగలరు. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానము చేయబడును. శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో.

ఇట్లు
షేక్ కరిముల్లా, న్యాయవాది
Nandigama : **చందమామపేట, నందిగామ**
తేది:01-07-2023 **సెల్ :9949119011**

IN THE HONOURABLE COURT OF THE 1ST ADDITIONAL DISTRICT JUDGE AT VIZIANAGARAM
M.O.P.No.320/2021
Between:
Mudadla Appa Rao ...Petitioner
And:
Gopudi Peda Venkata Narayana and others ...Respondents
To
The 1st Respondent
Gopudi Peda Venkata Narayana, S/o Kotaiah, aged about 60 years, driver cum owner of Maruthi Vaganor Car bearing No.AP 16 BK 2241, residing at Door No.3/162, Lakshmanaraopuram, Machilipatnam, Krishna District.

Take notice that the above petition filed by the petitioner under section 166 of M.V. Act for grant of compensation and the said case is stands posted **18-08-2023 at 10:30 A.M** before the above Court for your appearance, failing which the matter will be decide in your absence.

G.Venkata Naidu,
Advocate for the Petitioner,
Therlam Village,
Therlam mandalam,
Vizianagaram Dist.

NAME CHANGE

Jonnalagadda Aruna Kumari W/o late K. Hema Prasad R/o D.No. 2-136, Syndicate Bank Colony, Auto Nagar Road , Ramavarappadu, Vijayawada have changed my adopted Daughter's name from CHERUKURI HARSHIKA to KOTHAPALLI HARSHIKA an vide affidavit dated 03-07-2023 before Notary.

IN THE COURT OF HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE cum V ADDL. METROPOLITAN MAGISTRATE COURT
Madchal Malkajgiri District., at L B NAGAR
O.S. No.119 of 2022
BETWEEN:
G.Mutyalu, S/o Late Pichaiah .. PLAINTIFF
AND
R.Karuna W/o Lakshmipathi Rao & Others .. DEFENDANTS
NOTICE
To,
1) R. Karuna, W/o.Lakshmipathi Rao, (Defendant No.1) R/o.59-1-18, Rama chandra Nagar, Vijayawada - 520 008.

Take notice that the Plaintiff has field the above Suit against you & Others declare that the Plaintiff is Owner and Possessor of the Suit Schedule Property of. 200.00 sq. Yds., (167. sq. Mtrs.,) bearing plot No.31-D, in partly Sy. Nos.33/10 and part of 33/11 situated at Chengicherla Village & Grampanchayat, Ghatkesar (M), R.R. District. (Presently comes under Boduppal Muncipal Corporation, Madchal Malkajgiri Dist.,) The above Suit is posted for your apperence on **03-08-2023** at 10-30 am., If you are intrested to contest the matter, you may appear by person or through Counsel, failing which you may be declares ex-parte and matter will be proceeded further in your absence.

(BY ORDER OF THE COURT)
Hyderabad,
28-06-2023.
K N SWAMY,
Counsel for Plaintiff
Cell No.94401 51002
Do.6-4-47214, Krishna Nagar Colony, Axis Bank Lane, Opp. Gandhi Hospital, Secunderabad -500 080

మహారాజశ్రీ విజయవాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు వారి దివ్యసముఖమునకు
OS No. 2180/2021
Between
Vatti Hanumantha Reddy ... వాది
And
Vatti KondaReddy, S/o Late Kondareddy, Hindu 63 years, C/o Challagulla Chandra Mohan, D/No. 607, Near Water Tank, New Rajarajeswaripet, Vijayawada- 520015.
... ప్రతివాది

యీ దావా సమన్లు యీ ప్రతివాదికి అమలు జరుగుటకు వాయిదా ది.28-7-2023 అయినందున, సదరు ప్రతివాదికి ఆక్షేపణలు వున్న యెడల వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట హాజరై తెలియపరచుకోవలెను. లేనిచో పరోక్షమందు విచారించబడును.

పై కోర్టువారి అనుమతితో
విజయవాడ
ది.24-06-2023
Padilam RajaSekhar, B.Com, L.LB.,
అడ్వకేట్,
76-14-241బి, సెకండ్‌ఫ్లోర్,
గుప్తా క్లాత్‌షోరూమ్ దగ్గర,
స్వాతిథియేటర్ రోడ్డు, భవానీపురం.
విజయవాడ-520012.
సెల్ : 9885630209

సర్టిఫికెట్లు పోయినది

వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామానికి చెందిన మంగళ్ళూడి ఆనంద్, జుజ్జూరుజిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి 2015 .2016 లో పూర్తి చేసి అదే సంవత్సరం ఉత్తీర్ణ సాధించారు మరియు ఇమీకులేట్ జూనియర్ కళాశాల కంచికచర్లలో ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాలు 2017 .2018 . కళాశాలలో చదివి ఉత్తీర్ణ సాధించారు 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ మార్క్ లిస్ట్ లాంగ్ మెమోలు జూన్ నెల 20వ తేదీన జుజ్జూర్ నుండి వీరులపాడు ఆటోలో వెళ్తుండగా మార్గ మధ్యలో సర్టిఫికెట్ ఉన్న కవరు జారిపోయింది సర్టిఫికెట్లు దొరికినచో ఈ కింది ఫోన్ నెంబర్ కి తెలపగలరు
పదవ తరగతి హాల్ టికెట్ నెంబర్ 1612132559
ఇంటర్మీడియట్ హాల్ టికెట్ నెంబర్ 1825222685
గల మార్కు లిస్టు పోయినవి
ఫోన్ నెంబర్ 9542576771

In the court of the Prl. Junior Civil Judge court at Vijayawada
E.P. No. 78/2021 in C.C. 54/2013
Between
M.Venkateswara Rao .... DHR
and
Muppiri Rama Krishna, S/o Venkateswara Rao, R/o Velpuru Village, Kankipadu Mandal, Krishna District .... JDR

పై నెంబరు EP లో యిందలి JDRఅయిన మీకు పై కోర్టువారి నుండి Order 21 Rule 22 Noticeలను ఎన్నిసార్లు పంపించినను తీసుకొనక కావాలనే కాలయాపన చేయుచున్నారు. ఇట్టి స్థితిపై నెంబరు EP ది. 19-7-2023వ తేదీనకు వాయిదా అయివున్నది. కావున మీరు ప్రత్యక్షంగా గానీ, లేక అడ్వకేట్ గారి ద్వారా గానీ పై తెలిపిన కోర్టువారి ఎదుట ఉదయం 10-30 గం.లకు హాజరు కాగలరు. లేనిచో మీకు పరోక్షంగా తీర్మానించబడును.

పై కోర్టువారి అనుమతితో
వాయిదాతేది: 19-7-2023
విజయవాడ
ది.26-06-2023
బి.నాంచారయ్య,
బి.జ్యోతి,
అడ్వకేట్స్, కంకిపాడు.
ఫోన్ : 9493151848

మహారాజశ్రీ విజయవాడ 2వ అదనపు సీనియర్ సివిల్‌జడ్జి కోర్టువారి సముఖమునకు
I.P. No. 21/2022
Between
Movva Bala Koteswara Rao ... పిటీషనరు
And
1.Tatineni Surendar Lal S/o Venkateswara Rao, Hindu 70 years, D.No.13-120, Near Vignana Bharathi School, Poranki Po, Penamaluru Mandal.
2. Tatineni Radhika, W/o Venkata chandra Sekhar, Hindu, 35 years, D.No. 13-102, Donka Road, Poranki Po.
3. Musunuru Ramakrishna
4. Jetti Sravani, D/o Chadra Sekhara Rao Korrapati, Hindu 35 years, D.No. 6-51-1, Venkateswara Swamy area, Narakoduru, Chebrolu Mandal, Guntur Dist.
5. Lukka Pavan Kumar ... రెస్పాండెంట్స్

ఈ నెంబరులో 1, 2, మరియు 4వ రెస్పాండెంట్లకు ఈ కేసు నోటీసులు అమలు జరుగుటకు ది.24-7-2023 వాయిదా అయివున్నది. ఆక్షేపణలు వున్న యెడల పై కోర్టువారి యెదుట వాయిదారోజు ఉదయం 10-00 గం.లకు హాజరై తెలియపరచుకోవలెను. లేనిచో పరోక్షమందు విచారించబడును.

(పై కోర్టువారి అనుమతితో)
విజయవాడ
ది.24-06-2023
Sistla Hanumanth Prasad, B.Com, L.LB.,
అడ్వకేట్,
28-27-16ఎ, సూర్యనారాయణ వీధి,
సూర్యారావుపేట, విజయవాడ-2.
సెల్ : 9949307875

తిరువూరు నగర పంచాయతీ

టెండరు నోటీసు

ఆర్.ఓ.సి. నెం. 143/2023/ఇ1 **తేది : 04-07-2023**

తిరువూరు నగర పంచాయతీ 2020-21 సం॥నకు 15వ ఆర్థిక సంఘం టైడ్ గ్రాంటు రెండవ ఇన్స్టాల్మెంట్ నుండి పైపులైను నిర్మాణం పనులు మరియు గడప గడపకు మన ప్రభుత్వం (జి.జి.ఎం.పి.) గ్రాంటు నుండి సి.సి.రోడ్డు నిర్మాణము పనులు చేయుటకు టెండర్లు పిలువబడమైనది.
1) బిడ్ స్వీకరణకు ప్రారంభ తేది : 05-07-2023 ఉదయం 11-00 గం.లకు
2) బిడ్ స్వీకరణకు ఆఖరుతేది : 19-07-2023, సాయంత్రం 4-00 గం.లకు

కావున పై పనుల పూర్తి వివరములకు మరియు డౌన్‌లోడ్‌కు www.tender.apeprocurement.gov.in చూడవచ్చును. అని తెలియజేయడమైనది.

సం/- సయ్యద్ అబ్దుల్ రషీద్, కమిషనర్ (ఎఫ్.ఎ.సి.)
తిరువూరు నగర పంచాయతీ.

ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చూడాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జిల్లాలో ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా బాధ్యతతో పర్యవేక్షించాలనీ, పర్యావరణం దెబ్బతినకుండా వాల్టా చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్ఒ ఎం.వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు క్షేత్రాధికారులతో ప్రభుత్వ భూముల ఆక్రమణ జగనన్న సురక్ష తదితర అంశాలపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కొన్ని మండలాల్లో ప్రభుత్వ భూములు, ఆస్తులు ముఖ్యంగా చెరువులు కుంటలు వంటి జల వనరులు అన్యాక్రాంతం అవుతున్నట్లు ఆరోపణలు తన దృష్టికి వచ్చాయన్నారు. వాటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు. ఎక్కడైనా ప్రభుత్వ స్థలాలు భవనాలు దురాక్రమనకు గురైతే సంబంధిత మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహశీల్దార్లు తక్షణమే స్పందించి నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



వృద్ధురాలితో మాట్లాడుతున్న కలెక్టర్

మల్లమ్మకు అండగా ఉండి ఆదుకోవాలి

సమస్యల్లో ఉన్న నిస్సహాయురాలైన వృద్ధ మహిళ దేసు మల్లమ్మకు అండగా ఉండి ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం గూడూరు మండలం రామరాజుపాలెం గ్రామానికి చెందిన దేసు నారాయణరావు భార్య మల్లమ్మ జిల్లా కలెక్టర్ పి రాజాబాబును కలెక్టరేట్లోని వారి చాంబర్లో కలిసి విజ్ఞాపన పత్రం అందజేశారు. జిల్లా కలెక్టర్ ఆమె సమస్యను ఎంతో ఓపిగ్గా ఆలకించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన భర్త చనిపోయి సుమారు 7 సంవత్సరాలు అయిందని అప్పటినుంచి తాను ఒంటరిగా నివసిస్తున్నానన్నారు. తన ఇంటి పక్కన నివాసం ఉంటున్న దేసు రెడ్డమ్మ, దేసు వేణు, దేసు నాగమణి, పిట్ల వెంకట నాంచారయ్య సోమవారం సాయంత్రం అక్రమంగా తన స్థలంలోకి చొరబడి తన ఇంట్లోని కరెంటు ఫీజును లాగివేసి ఇంటి చుట్టూ ఉన్న తాటాకుల దడిని పీకివేసి తనపై దాడి చేశారన్నారు. కేసు వెనక్కు తీసుకోకపోతే చంపేస్తామని బెదిరిస్తున్నారని వాపోయారు. దీంతో జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ ఆమెను అన్ని విధాలా ఆదుకుంటామని ధైర్యంగా ఉండాలంటూ ఓదార్చారు. గూడూరు తహసీల్దారు, ఎస్సైలు వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకొని ఆమెకు ఎలాంటి ప్రాణహాని జరక్కుండా రక్షణ కల్పించాలని సూచించారు.

నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య పి.రాజశేఖర్

ప్రజాశక్తి-గన్నవరం

విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య పి.రాజశేఖర్ పిలుపునిచ్చారు. విద్యార్థి నాయకుల ప్రమాణ స్వీకారోత్సవం స్థానిక వి.ఎస్.సెయింట్ జాన్స్ పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో ఎన్నిక కాబడిన పాఠశాల బాలుర విద్యార్థి నాయకుడు బి.ప్రణీత్, బాలికల నాయకురాలు ఆర్. శ్రీనిధి, కళాశాల బాలుర నాయుకుడు



జ్యోతిప్రజ్వలనలో పాల్గొన్న ఎఎన్‌యు విసి ఆచార్య పి.రాజశేఖర్

శ్యాన్‌డన్, బాలికల నాయకురాలు భవి, తరగతుల వారీగా క్యాబినెట్ విద్యార్థుల ఆచార్య పి.రాజశేఖర్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అనీ, పాఠశాల స్థాయి నుండి నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవటం ద్వారా భవిష్యత్తుతో దేశాన్ని నడిపించే ఉత్తమ నాయకులు కాగలరని ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. చదువుతోపాటు ప్రపంచ విజ్ఞానం, సామాజిక సేవ, క్రీడలు వంటి అంశాల్లో ప్రావీణ్యత సాధించాలన్నారు. రోజురోజుకూ వస్తున్న కొత్త టెక్నాలజీపై అవగాహన పెంచుకోవటం ద్వారా భవిష్యత్తులో మంచి ఉపాధి, ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవచ్చునన్నారు. ఎన్‌సిసి 39వ బెటాలియన్ సెకండ్ కమాండర్ రాజేష్ తివారీ, ప్రత్యేక అతిథిగా పాఠశాల పూర్వ విద్యార్థి హరివిశ్వనాథ్ విద్యార్థి నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ రెవరెండ్ బ్రదర్ సంతోష్ కుమార్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో రెవరెండ్ బ్రదర్. సి.జె. థామస్, రెవరెండ్ బ్రదర్ జిమ్మీ కురియోకోస్, రెవరెండ్ బ్రదర్. భల్లా జోసఫ్, రెవరెండ్ బ్రదర్. జయబాలన్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

మత్తు పదార్థాల అక్రమ రవాణాను నిరోధించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

గంజాయి, మత్తు పదార్థాల వినియోగం, విక్రయాలు, రవాణాను అరికట్టడానికి ఆయా శాఖలు సమన్వయంతో పటిష్టంగా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి తెలిపారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్లో మాదక ద్రవ్యాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్లతో తాడేపల్లి నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను యువతకు తెలియజేయాలన్నారు. విద్యార్థులు మత్తుపదార్థాల భారిన పడకుండా పాఠశాలలు, కళాశాలలు వద్ద - అవగాహనా కార్యక్రమాలు పెద్దఎత్తున నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లాల కలెక్టర్లకు సిఎస్ సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు చీఫ్ సెక్రటరీకి బదులిస్తూ చల్లపల్లి, పెడన వంటి ప్రాంతాల్లో సాగు చేస్తున్న గంజాయి పంటను ధ్వంసం చేశామన్నారు. కొరియర్ ఆర్టీసీ రవాణా పార్సిళ్లపై నిఘా పెంచామన్నారు.

పాల కేంద్రం అధ్యక్షుడిగా అమలేశ్వరరావు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

గుడ్లవల్లేరు మండలంలోని రెడ్డిపాలెం పాల సహకార సంఘం అధ్యక్షుడిగా మోదుగుమూడి అమలేశ్వరరావు ఎన్నికయ్యారు. మంగళవారం నిర్వహించిన ఎన్నికల్లో వైసిపికి చెందిన అమలేశ్వరరావు నియమితులు కావడం అభినందనీయమని పాల ఉత్పత్తిదారులు పేర్కొనానరు.

నాయకులకు నివాళి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

మచిలీపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతి, వంగవీటి మోహన్ రంగా జయంతి, స్వామి వివేకానంద జయంతి, మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి, కీర్తిశేషులు బచ్చుల అర్జునుడు జయంతి సందర్భంగా మచిలీపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, పట్టణ పార్టీ అధ్యక్షులు ఇలియాస్ పాషా, కార్యదర్శి వెంకన్న, మాజీ హాస్పిటల్ చైర్మన్ తలారి సోమశేఖరరావు, కార్పొరేటర్ సుధాకర్, సీనియర్ నాయకులు వాలిశెట్టి తిరుమలరావు, జగన్మోహనరావు, చిన్ని, సుబ్బారావు గోకుల్ శివ, వాడపల్లి మహేష్, లోగిశెట్టి వెంకటస్వామి, ఆళ్ల మాధవ, శివకోటి రాజేంద్రప్రసాద్, మహిళా అధ్యక్షురాలు లంకిశెట్టి నీరజ, మహిళా నాయకురాలు బడుగు బడుగు రమాదేవి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

ఆదర్శ నేత మానికొండ సూర్యావతి

ప్రజాశక్తి-గన్నవరం

ఆదర్శ నేత మానికొండ సూర్యవతి అని పలువురు వక్తలు తెలిపారు. మంగళవారం గన్నవరం ఐద్వా కార్యాలయంలో సిపిఎం నేత మానికొండ సూర్యవతి వర్థంతి నిర్వహించారు.



గన్నవరంలో

ఐద్వా నాయకులు సి హెచ్. వి. లక్ష్మి ఆమె చిత్ర పటానికి పూలు వేసి జోహార్లు అర్పించారు. సిపిఎం మండల నాయకులు అనుమోలు వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఉంగుటూరు ఎంపీపీగా, ఎమ్మెల్సీగా పనిచేసి పేద ప్రజలకు అనేక సేవలు అందించారని తెలిపారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి కట్టించడం ద్వారా దేశానికే ఆదర్శంగా నిలిచారని గుర్తుచేశారు. ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మల్లంపల్లి జయమ్మ మాట్లాడుతూ సూర్యావతి త్యాగనిరతిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మహిళల అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారన్నారు. ఆమె పోరాట స్ఫూర్తిని తీసుకొని ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు ఓరుగంటి మరియమ్మ, రాణి, పఠాన్ సల్మా, సిపిఎం, సిఐటియు నాయకులు పాల్గొన్నారు. **ఉంగుటూరు :** మండలంలోని పెద్ద అవుటుపల్లి గ్రామంలో మానికొండ సూర్యావతి వర్థంతి, అల్లూరి సీతారామరాజు 104వ వర్థంతి సభ జరిగింది. సిపిఎం పెద్ద ఆవుటపల్లి శాఖ కార్యదర్శి కే సీతారామరాజు అధ్యక్షత వహించారు. సిపిఎం మండల కార్యదర్శి అజ్మీర వెంకటేశ్వరరావు నివాళు లర్పించారు. సిపిఎం మండల కమిటీ సభ్యులు కె.రామరాజు, మహిళా కార్యదర్శి జ్యోతి, సభ్యులు నాగమణి, రమణ, జోజి, కోటేశ్వరరావు, వీరయ్య, సాంబయ్య, ఇశ్రాయేలు నివాళులర్పించారు.



ఉంగుటూరులో

వేధింపుల ఎంపిటిసిని అరెస్ట్‌చేయాలి

పామర్రులో అంగన్వాడీ ఉద్యోగుల ధర్నా

ప్రజాశక్తి-పెదపారుపూడి (పామర్రు)

పెదపారుపూడి మండలం గురివిందగుంట గ్రామ అంగన్వాడీ కార్యకర్త దారం అన్నపూర్ణమ్మకు న్యాయం చేయాలని, ఆమెను వేధింపులకు గురి చేసిన ఎంపీటీసీ వేమూరి మోహన్, అతని అనుచరులను అరెస్టు చేయాలని డిమాండ్‌చేస్తూ ఐసిడిఎస్ పామర్రు ప్రాజెక్ట్



అంగన్వాడీ ఉద్యోగులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్

పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పామర్రు ఎన్టీఆర్ సర్కిల్‌లో ధర్నా నిర్వహించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న పామర్రు ఎమ్మెల్యే కైలా అనిల్ కుమార్ ధర్నా వద్దకు చేరుకొని దారం అన్నపూర్ణమ్మకు జరిగిన అన్యాయాన్ని ఖండిస్తున్నానని పేర్కొన్నారు. ఆమెను ఆత్మహత్యకు ఉసిగొలిపిన వారిని అరెస్టు చేయిస్తానని హామీ ఇచ్చారు. పామర్రు సిఐను పిలిచి వెంటనే విచారణ జరిపి ఎఫ్ఐఆర్ కట్టాల్సిందిగా ఆదేశించారు. ఆమె కుటుంబానికి అండగా ఉంటామని, మెరుగైన వైద్యం కోసం డాక్టర్లతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. అనంతరం పామర్రు ఐసిడిఎస్ ప్రాజెక్టు కమిటీ (సిఐటియు) సభ్యులు సిఐతో ఆ గ్రామంలో జరుగుతున్న విషయాలను వివరించారు. సిఐ స్పందిస్తూ అన్నపూర్ణమ్మ కుటుంబానికి పోలీసులు అండగా ఉంటారనీ, ఆ గ్రామంలో పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రమాదేవి, జిల్లా అధ్యక్షురాలు నిర్మల, జ్యోతి, నాంచారమ్మ, రెజీనా రాణి, సిఐటియు జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి రవి, జిల్లా ఉపాధ్యక్షులు ఓ గంగాధర్ ప్రసాద్, సిఐటియు పామర్రు మండల అధ్యక్షులు ఐ.రాజు, ఎం.విల్సన్, కె.నాగభూషణం, పామర్రు ఐసిడిఎస్ ప్రాజెక్టుకు చెందిన అన్ని సెక్టార్ల వర్కర్స్ అండ్ హెల్పర్స్ పాల్గొన్నారు.

ధర్మకర్త పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

గుడ్లవల్లేరు మండలం వేమవరంలోని శ్రీ కొండాలమ్మ అమ్మవారి దేవస్థానానికి మిగిలిన ఒక ధర్మకర్త మండలి సభ్యుని పోస్టు భర్తీకి దరఖాస్తులు కోరుతున్నామని దేవస్థానం కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో ధర్మకర్తలుగా నియమించబడిన పదిమందిలో తొమ్మిది మంది ప్రమాణం స్వీకారం చేయగా మిగిలిన ఒక నూతన ధర్మకర్త నియామకానికి ఉప కమిషనర్, ధర్మదాయ శాఖ, కాకినాడ వారి ఉత్తర్వుల ప్రకారం ఈనెల ఒకటో తేదీన నోటిఫికేషన్ జారీ చేశారనిపేర్కొన్నారు. ఆసక్తి కలవారు ఈనెల 24వ తేదీలోగా ఉప కమిషనర్, దేవదాయ ధర్మదాయ శాఖ, రామారావు పేట, కాకినాడ చిరునామాకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు.

గుర్రపు డెక్కతో నిండిన మురుగు డ్రెయిన్లు

ప్రజాశక్తి-ఘంటసాల

ఘంటసాల మండల పరిధిలోని చిల్లలవాగు, గుండేరు మురుగు డ్రెయిన్‌లో విపరీతంగా గుర్రపు డెక్క పెరిగిపోయింది కనీసం మురుగు కదలని పరిస్థితి కనిపిస్తున్నాయి. ఇటీవల వర్షాకాలం ఆరంభం కావటంతో వ్యవసాయ పనులకు రైతులు సిద్ధపడుతుండగా, మండల పరిధిలో మురుగంతా పోవడానికి ఉపయోగపడే మురుగు డ్రెయిన్లు గుర్రపుడెక్కతో నిండిపోయి ఉన్నాయి. కాస్త వర్షాలు ఎక్కువగా కురిస్తే నీరు పోయే పరిస్థితులు కనబడటం లేదని పేర్కొన్నారు. డ్రెయిన్లలో నీరు ఎగతన్నితే పంట పొలాలు ముంపుకు గురయ్యే ప్రమాదముంటుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఖరీఫ్ సాగుకు ముందే గుర్రపు డెక్క తొలగించాల్సిన అధికారులు నిర్లక్ష్య ధోరణి కారణంగా మేము ఇబ్బందులు పడాలా? అని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు కురుస్తున్నందున మురుగు డ్రైన్లో తూడు, గుర్రపుడెక్క తొలగించాలని కోరుతున్నారు.

హిమాన్ష్‌కు అభినందన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని చేగు విద్యాలయంలో అబ్దుల్ కలాం వరల్డ్ రికార్డు పురస్కారం సాధించిన బండి హిమాన్ష్‌ను ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.



ఆన్లైన్ ద్వారా అబ్దుల్ కలాం వరల్డ్ రికార్డ్ సంస్థ నిర్వహించిన పోటీలో హిమాన్ష్ పాల్గొని అతి తక్కువ సమయంలో ఇంగ్లీష్ రైమ్స్ చూడకుండా చెప్పడంతో అబ్దుల్ కలాం వరల్డ్ రికార్డు లెజెండ్ స్థానాన్ని కల్పిస్తూ హిమాన్ష్‌కు ఉత్తమ పురస్కారం అందించారు. మంగళవారం చేగు విద్యాలయంలో హిమాన్ష్ తల్లిదండ్రులు ఉదయ్, ప్రియాంకాలను చేగు విద్యాలయం ప్రిన్సిపల్ రాయపూడి నరసింహారావు అభినందించారు.

'వి' సూపర్ డేటా ప్యాక్‌ల ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ప్రముఖ టెలికాం ఆపరేటర్ వి రెండు ప్రత్యేకమైన సాచెట్ డేటా ప్యాక్‌లను ప్రవేశపెట్టిందని సంస్థ ప్రతినిధి ఈశ్వర్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సూపర్ అవర్, సూపర్ డే పేరుతో లభించే ఈప్యాక్‌లు వి ప్రీపెయిడ్ వినియోగదారులకు ఎటువంటి అంతరాయం లేకుండా ఉచితంగా డేటాను వినియోగించుకునే విధంగా చేసుకోవచ్చని తెలిపారు. అందుబాటు ధరలతో సూపర్ అవర్ అపరిమిత డేటాను 60 నిముషాల పాటు రు. 24లు, వి సూపర్ డే 6జీబీ డేటాను 24 గంటల పాటు కేవలం రు. 49లకు పొందే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. వి వినియోగదారులు వి యాప్ లేదా సమీపంలోని స్టోర్‌లో సరికొత్త డేటా ప్యాక్‌లతో రీచార్జి చేసుకోవచ్చని తెలిపారు.

డేటా సైన్స్‌లో ఆన్‌లైన్ లెర్నింగ్ కోర్సులు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ప్రముఖ ఇంజనీరింగ్ విద్యా సంస్థ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ గౌహతి ఆన్‌లైన్ లెర్నింగ్‌లలో బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ డిగ్రీ ప్రోగ్రామ్‌ను ప్రారంభించినట్లు సంస్థ ప్రతినిధి రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. డేటా సైన్స్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అన్ కోర్సెరా ప్లాట్‌ఫారమ్‌పై కోర్సును అందిస్తున్నట్లు తెలియచేశారు. ఈఆన్‌లైన్ డిగ్రీ డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యార్థులకు ఉపాధి అవకాశాల కోసం డిజైన్ చేసినట్లు తెలిపారు. బీఎస్సీ ఆనర్స్‌లో అందించే కోర్సులకు ఈనెల 19వ తేదీ నుండి ధరఖాస్తు చేసుకోవచ్చని, అక్టోబరు నుండి తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు.

'ఉపాధ్యాయులకు జీతాలు వచ్చేలా చూడాలి'

ప్రజాశక్తి-నందిగామ: ఇటీవల జరిగిన విద్యాశాఖ అధికారుల బదిలీలలో ప్రస్తుతం పని చేయుచున్న ఎంఇఓ మారడం వల్ల నందిగామ, చందర్లపాడు, కంచికచర్ల, వీరులపాడు తదితర మండలాల్లో పనిచేస్తున్న మండల పరిషత్ ఉపాధ్యాయుల జీతం బిల్లులు ఇంతవరకు ట్రెజరీ సైట్‌లో అప్రూవల్ కాలేదు. దీంతో నాలుగో తేదీ వచ్చిననాఉపాధ్యాయుల ఖాతాలకు జాతాలు జమ కాలేదని యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ట్రెజరర్ మహేశ్వర వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఎంఈవో-1 కు జరిగిన కౌన్సిలింగ్‌లో ఎన్టీఆర్ జిల్లాలోని 17 మండలాల్లో 12 మండలాలకు ఎంఈఓ పోస్టు ఎవరూ కోరుకోలేదని, ప్రభుత్వం ఇప్పటికైనా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి జీతాలు వచ్చేలా చూడాలని ఆయన కోరారు.

'ప్రవళిక మృతిపై విచారణ జరపాలి'

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: వత్సవాయి మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన దళిత బాలిక తుంగ ప్రవళిక మృతదేహానికి రీ పోస్టుమార్టం చేసి సింగిల్ జడ్జితో విచారణ జరిపించాలని ఎమ్మార్పీఎస్ మహాజన సోషలిస్ట్ పార్టీ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ డిమాండ్ చేశారు. పట్టణంలోని ఆర్అండ్‌బి బంగ్లాలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పోలంపల్లి గ్రామంలో మే 7న తుంగా ప్రవళిక అనుమానాస్పద స్థితిలో మృతిచెందిందని తెలిపారు. ఈ కేసులో అధికారుల నుంచి స్పందన లేకపోవడంతో ఈ నెల 16న వత్సవాయి పోలీస్‌స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోట డానియల్, యంద్రాంతి కోటేశ్వరరావు, మంద పిచ్చయ్య, మాతంగి దావీదు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నెపాక కాంతారావు పాల్గొన్నారు.

అత్యుత్తమ మండలాలుగా ఇబ్రహీంపట్నం, పెనుగంచిప్రోలు

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి-విజయవాడ: అభిలషణీయ బ్లాక్ పథకం (ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం)లో భాగంగా జిల్లాలో ఎంపిక చేసిన ఇబ్రహీంపట్నం, పెనుగంచిప్రోలు మండలాలను (బ్లాక్స్‌ను) దేశంలోనే అత్యుత్తమ మండలాలు (బ్లాక్)గా తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు నీతిఆయోగ్ ఉన్నతాధికారులకు వివరించారు. అస్పిరేషనల్ డిస్టిక్ట్ ప్రోగ్రాం (ఏడిపి)లో భాగంగా దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాంలో భాగంగా మంగళవారం ఢిల్లీ నుండి నీతిఆయోగ్ ఉన్నతాధికారులు వర్చువల్‌గా సమావేశం నిర్వహించారు. నగరంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలోని వీడియోకాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డిల్లీరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎంపిక చేసిన ఇబ్రహీంపట్నం, పెనుగంచిప్రోలు



మండలాలను (బ్లాక్స్‌ను) లో నీతిఆయోగ్ నిర్ధేశించిన విధి విధానాలను పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నామన్నారు. ఎంపిక చేసిన రెండు బ్లాక్‌లు అభివృద్ధి చెందిన అర్బన్ బ్లాక్ దగ్గరగా ఉన్నందున ఆస్థాయిలో అత్యుత్తమ బ్లాక్‌లుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆయా బ్లాక్‌ల అభివృద్ధికి మౌలికరంగం (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్), పెట్టుబడి (ఇన్వెస్ట్‌మెంట్), ఆవిష్కరణ (ఇన్నోవేషన్), సమ్మిళితం (ఇంక్లూజన్) పై దృష్టి సారిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలను ఆయా మండలాలో ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకుని నూరు శాతం అమలు చేస్తున్నామన్నారు. ప్రణాళిక విభాగం సమన్వయంతో కింద స్థాయి నుండి అభివృద్ధిపై దృష్టి సారిస్తున్నామన్నారు. ఆయా బ్లాక్‌లలో నివసిస్తున్న ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులతో వర్క్‌షాపులు, కాన్ఫరెన్స్‌లు నిర్వహించుకుని సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆయా బ్లాక్‌లలోని గ్రామ సచివాలయ వ్యవస్థలోని వాలంటీర్ల ద్వారా డేటా సేకరించుకుని ముందుకు వెలుతున్నామన్నారు. విద్య, ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి, పంచాయతీరాజ్, రూరల్ డవలప్‌మెంట్, వ్యవసాయ అనుబంధ రంగాలు తదితర శాఖల సమన్వయంతో ఆకాంక్షత్మక మండలాలు(బ్లాక్)లుగా తీర్చిదిద్దుతున్నామని కలెక్టర్ నీతిఆయోగ్ ఉన్నతాధికారులకు వివరించారు.

ఇంటి వద్దకే రేషన్ పంపిణీ చేయాలి

జెసి సంపత్‌కుమార్



రేషన్ పంపిణీని పరిశీలిస్తున్న జెసి

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్

మొబైల్ డిస్పర్సింగ్ యూనిట్ (యండియు) వాహన అపరేటర్లు సమయపాలన ఖచ్చితంగా పాటిస్తూ కార్డు దారుల ఇంటి వద్దే రేషన్ పంపిణీ చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ అన్నారు. విజయవాడ సర్కిల్ -2లోని లబ్బీపేట 244 రేషన్ డిపో, మొగల్రాజపురం రేషన్ డిపో 321 పరిధిలో రేషన్ పంపిణీ చేస్తున్న మొబైల్ డిస్పర్సింగ్ యూనిట్ (యండియు) వాహనాలు, పంపిణీని మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేసి రేషన్ బియ్యాన్ని పొందుతున్న కార్డుదారులను విచారించగా వారు పంపిణీ పట్ల పూర్తి సంతృప్తిని వ్యక్తం చేశారన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రేషన్ కార్డుదారులకు బియ్యం పంపిణీ విధానాన్ని ప్రతి నెల తప్పనిసరిగా తనిఖీలు చేసి పారదర్శక పంపిణీ జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. యండియు వాహన అపరేటర్లు ప్రతీ నెల సమయ పాలన పాటిస్తూ కార్డు దారుల ఇంటి వద్దే మర్యాదపూర్వకంగా వ్యవహరించి రేషన్ పంపిణీ చేయాలని అన్నారు. తప్పని సరిగా రేషన్ దుకాణాలు, యండియు వాహనాలను పౌరసరఫరాల అధికారులు తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో 5 లక్షల 86 వేల 645 రేషన్ కార్డులు ఉన్నాయని వీటిలో 5 లక్షల 63 వేల 582 తెల్లరేషన్ కార్డులు కాగా 23,063 అంత్యోదయ రేషన్ కార్డులు ఉన్నాయన్నారు. కార్డుదారులకు 958 రేషన్ దుకాణాలు 374 మొబైల్ వాహనాలు ద్వారా 8,375 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. నాణ్యమైన రేషన్ బియ్యాన్ని ప్రతి నెల మొదటి వారంలో కార్డు దారులకు పంపిణీ చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. మొదటి వారంలోనే దాదాపు 70 నుండి 80 శాతం మంది కార్డుదారులు రేషన్ దుకాణాలు మొబైల్ వాహనాల ద్వారా బియ్యాన్ని పొందుతున్నారన్నారు. ఈనెల నుండి గోధుమపిండి కూడా పంపిణీ చేయనున్నట్లు జాయింట్ కలెక్టర్ అన్నారు. నిత్యావసర సరుకుల పంపిణీలో ఏమైనా ఫిర్యాధులు ఉంటే ఇంటిగ్రేటెడ్ టోల్ ఫ్రీ నెంబర్ 1967కు ఫోన్ చేసి ఫిర్యాధులు చేయవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల అధికారి జి. మోహన్‌బాబు, సహాయ పౌరసరఫరాల అధికారి సి. ధనుంజయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నోటు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-భవానీపురం: 50వ డివిజన్ మరుపిళ్ల చిట్టి ప్రాథమిక పాఠశాల కస్తూరి సీతారామయ్య ప్రాథమిక పాఠశాలలోని ఎ.మోహన్‌రావు తల్లిదండ్రుల జ్ఞాపకార్థం నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బి.సత్యబాబు మాట్లాడుతూ పేద విద్యార్థులకు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.

సితారా కలెక్షన్స్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: నాణ్యత ప్రమాణాల్లో అత్యంత ప్రసిద్ధిగాంచిన పిఎంజె జ్యూయలరీ బ్రాండ్ ఆధ్వర్యంలో సరికొత్తగా సితారా కలెక్షన్స్‌ను ఆవిష్కరించినట్లు సంస్థ ఇన్‌ఛార్జి పి.జె.కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సితారా సిగ్నేచర్ కలెక్షన్స్ పేరుతో వివిధ ఆభరణాలను ఆవిష్కరించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 13వ తేదీన నగరంలో అతి పెద్ద వివాహ ఆభరణజాల ప్రదర్శనను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పదివేల కన్నా ఎక్కువ డిజైన్లు ఈ ప్రదర్శనలో ఉంటాయని తెలిపారు. భవిష్యత్తు తరాలను ఆకట్టుకునే ఆభరణాలను రూపొందించడంలో పీఎంజె ప్రత్యేకత సంతరించుకుందని తెలిపారు. నవీన ట్రెండ్‌లను కూడా ఆవిష్కరించనున్నట్లు తెలిపారు.

అల్లూరికి ఘన నివాళి

ప్రజాశక్తి-విజయవాడ: అల్లూరి సీతారామరాజు 126వ జయంతిని పురస్కరించుకుని ఎన్‌టిఆర్ కలెక్టరేట్ క్యాంప్ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్‌కుమార్ మంగళవారం పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు గిరిజనులను సంఘటితం చేసిన మహోన్నత వ్యక్తి అన్నారు. బ్రిటీష్ వారి అటవీ చట్టం నుండి గిరిజనులను కాపాడేందుకు అనేక పోరాటాలు చేశారన్నారు. మంచి చెడులను వివరించి పోరాటంలోను నైతిక విలువలను పాటించారన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పీడీ కె.శ్రీనివాస్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎం.రుక్మాంగదయ్య, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ జె.సునీత తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-రెడ్డిగూడెం:** జెడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయభాస్కర్‌రెడ్డి అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల సచివాలయాల కన్వీనర్ ఉయ్యూరు భరత్‌కుమార్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు కుప్పిరెడ్డి వరప్రసాద్‌రెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ రెడ్డి, ఎండిఓ విష్ణు ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి డాక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంచికచర్ల:** స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి ఎ.రామచంద్రుడు అల్లూరి సీతారామరాజు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ లైబ్రేరియన్ రంగిశెట్టి వెంకటేశ్వర్లు, స్కూల్ ఉపాధ్యాయుడు బిక్షమయ్య, కనకారావు, ఇస్మాయిల్, సర్వేశ్వరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం:** కొండపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన అల్లూరి 125వ జయంతి, వంగవీటి మోహనరంగా 76వ జయంతి డీసీసీ అధ్యక్షులు బొర్రా కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



అల్లూరికి నివాళులర్పిస్తున్న కలెక్టర్, జెసి

పీసీసీ కార్యదర్శి పోతురాజు ఏసుదాసు, డిసిసి ప్రధాన కార్యదర్శి అక్కల ప్రసాద్, నాయకులు రాగాల రాము, పోతురాజు థామస్ పాల్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు:** స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచి వేల్పుల పద్మ, కుమారి ఆధ్వర్యంలో అల్లూరి జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె లక్మి కల్యాణి, మండల స్పెషల్ ఆఫీసర్ ఎం.సత్యనారాయణ, మండల పరిషత్ ఏఓ సిద్దారెడ్డి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ డి జనార్ధనరావు పాల్గొన్నారు.